లక్ష్యం సమస్యమీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్, రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్: 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:341 బుధవారం 4-2-2026 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## సహనమే నేడు దేశానికి
# మంచి ఫలితాలను తెచ్చిపెట్టింది



### ట్రేడ్‌డీల్ భారత్ కు లాభాలు..

న్యూ ఢిల్లీ నుంచి

అమెరికాతో భారత్ ట్రేడ్ డీల్ పై ప్రధాని నరేంద్రమోదీ మొదటిసారి స్పందించారు. మంగళవారం నాడు ఎన్డీఏ సమావేశం నిర్వహించిన ఆయన.. ఈ అంశంపై మంత్రులు, నేతలతో మాట్లాడారు.
భారత్ పై అమెరికా వేసిన టారిఫ్ లతో ఎన్ని విమర్శలొచ్చినా.. ఈ క్షణం కోసమే సహనంతో ఉన్నట్లు చెప్పారు. ఆ సహనమే నేడు దేశానికి మంచి ఫలితాలను తెచ్చిపెట్టిందన్నారు. అమెరికాతో చేసుకున్న ఒప్పందం దేశంలో అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందన్నారు. వాణిజ్య పరమైన చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరితో ఉందనేందుకు ఇదే నిదర్శనమన్నారు. కొన్నాళ్లుగా ప్రపంచ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. ఇండియా మాత్రం సహనంతో వాణిజ్యపరంగా లాభాలు పొందుతోందన్నారు. ఈ ట్రేడ్ డీల్ వల్ల భారత్ నుంచి ప్రధానంగా ఎగుమతులు చేసే రంగాలకు ఎక్కువలాభాలు చేకూరనున్నాయి. ముఖ్యంగా ఆక్వారంగానికి ఇది భారీ ఊరటని చెప్పాలి. 60 శాతానికి పైగా రొయ్యలను భారత్ అమెరికాకు ఎగుమతి చేస్తుంది. అందులోనూ ఏపీ నుంచే అధిక ఎగుమతులు ఉంటాయి. గతంలో టారిఫ్ లను పెంచడంతో ఆక్వా రంగం కుదేలయింది. ఇప్పుడు ఆ నష్టాలనుంచి కోలుకునే అవకాశం లభించింది. అలాగే టెక్స్ టైల్, ఫార్మా, ఆటో పార్ట్స్, వ్యవసాయ రంగాలకు కూడా ఈ ట్రేడ్ డీల్ ద్వారా లాభం చేకూరనుంది.

# నాలుగు రాష్ట్రాల్లో రేర్ ఎర్త్ కారిడార్లు..

న్యూ ఢిల్లీ నుంచి

రేర్ ఎర్త్ మినరల్స్ కోసం 4 రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ మేరకు బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్న నిర్మల..ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేరళ, ఒడిశా, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ప్రత్యేక మైనింగ్ మిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. తీర ప్రాంత రాష్ట్రాలపై దృష్టి సారిస్తామన్న మంత్రి ప్రపంచస్థాయి కంటెయినర్ ఉత్పత్తి కార్పొరేషన్ నెలకొల్పుతామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఫార్మా, విద్య, పరిశోధనకు జాతీయ స్థాయిలో 3 కొత్త విద్యా సంస్థల స్థాపనకు నిర్ణయించినట్లు తెలిపారు. ఛాంపియన్ ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు. సెమీ కండక్టర్ ఇండియా మిషన్ 2.0 కోసం రూ.40 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో కొత్తగా మూడు రసాయన పార్కుల స్థాపన, ప్రపంచస్థాయి కంటెయినర్ ఉత్పత్తి కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జౌళీ రంగ విస్తరణ, అధునీకీకరణ, ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మన జౌళీ ఉత్పత్తుల అంతర్జాతీయ బ్రాండింగ్ కోసం ప్రత్యేక కార్యాచరణ, మెగా టెక్స్‌టైల్స్ పార్కులు, పరిశ్రమలకు విద్యా సంస్థల అనుసంధానం వంటి వాటిని తన ప్రసంగంలో పేర్కొన్నారుఅపార ఖనిజ సంపద ఉన్న ఏపీ, ఒడిశా, తమిళనాడు, కేరళలో ఈ కారిడార్లను ఏర్పాటు చేస్తామని, ఆయా రాష్ట్రాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ మైనింగ్, ప్రాసెసింగ్, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ ను ప్రోత్సహిస్తామని వెల్లడించారు. అయితే, వీటిలో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రం ఇలా వరాలు కురిపించినట్టుగా అంచనా వేస్తున్నారు.కాగా, కన్జూమర్ ఎలక్ట్రానిక్ పరికరాలు, స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రిక్ వెహికల్స్, ఫైటర్ జెట్ ల పరికరాల తయారీకి 17 రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ అత్యంత కీలకంగా ఉన్నాయి. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ మైనింగ్ లో నెంబర్ వన్ గా ఉన్న చైనా.. ప్రపంచ ఉత్పత్తిలోనే 60 శాతం వాటాను కలిగి ఉంది. రిఫైన్డ్



ప్రొడక్షన్ లో ఆ దేశానికి ఏకంగా 90 శాతం వాటా ఉంది. దీంతో ప్రపంచ దేశాలన్నీ చైనాపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా మన దేశంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్ల మైనింగ్ ను పెంచుకునే దిశగా రేర్ ఎర్త్ కారిడార్లను ఏర్పాటు చేస్తున్నట్టు ఆర్థిక మంత్రి ప్రకటించారు.

### భారత్-అమెరికాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్

అమరావతి (లక్ష్యం న్యూస్)

- ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ఇది ఓ చారిత్రాత్మక ఘట్టం అంటూ ఎక్స్ లో పోస్ట్ చేసిన సీఎం
- అమెరికాతో చారిత్రక వాణిజ్య ఒప్పందం చేసుకోవటంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అభినందించిన ముఖ్యమంత్రి
- సుంకాలను 18% శాతానికి తగ్గించడం ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్న సీఎం.
- నిరంతరం ప్రపంచ వృద్ధిని కాంక్షించేలా ఈ దార్శనిక నిర్ణయం ఉందని వెల్లడించిన ముఖ్యమంత్రి.
- ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థికశక్తి కేంద్రంగా తన పాత్రను సుస్థిరం చేసుకుంటోందన్న సీఎం.
- భారత ఎగుమతుల్లో పోటీ తత్వాన్ని గణనీయంగా పెంచేలా ఒప్పందం ఉందని ట్వీట్ లో పేర్కొన్న సీఎం.
- ఈ చారిత్రాత్మక ఒప్పందం ఏపీ సహా దేశ యువత, రైతులకు అపారమైన అవకాశాలను సృష్టిస్తుందని ట్వీట్ లో పేర్కొన్న ముఖ్యమంత్రి.

## అమెరికా టారిఫ్ తగ్గింపు
# ఆక్వా రంగానికి శుభవార్త

**- 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
**- టారిఫ్ తగ్గింపుతో రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులు, ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం**
**- ఫ్రోజెన్ ష్రింప్ సహా సముద్ర ఆహార ఎగుమతులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం**
**- యూరోప్, చైనా, వియత్నాం, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి అమెరికేతర మార్కెట్లకు స్థిరంగా కొనసాగుతున్న ఎగుమతులు**
**- రైతులు, మత్స్యకారులకు ఆదాయ స్థిరత్వం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న మంత్రి అచ్చెన్న**

**అమరావతి, ఫిబ్రవరి 3:(లక్ష్యం న్యూస్)**

అమెరికా ప్రభుత్వం భారతీయ సముద్ర ఆహార ఎగుమతులపై విధించిన టారిఫ్‌ను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం కింద ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులకు, ముఖ్యంగా ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం లభిస్తుందన్నారు. గతంలో 25 శాతం టారిఫ్‌కు అదనంగా శిక్షాత్మక టారిఫ్‌లతో కలిపి మొత్తం 5058 శాతం వరకు టారిఫ్ భారం పడటంతో, 2025 ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో అమెరికాకు భారతదేశం నుంచి జరిగే సముద్ర ఆహార ఎగుమతులు పరిమాణంలో సుమారు 15 శాతం తగ్గి 2.01 లక్షల మెట్రిక్ టన్నులకు, విలువలో 6.3 శాతం తగ్గి 1.72 బిలియన్ అమెరికన్ డాలర్లకు పడిపోయాయని గుర్తు చేశారు. ముఖ్యంగా అమెరికాకు ప్రధానంగా ఎగుమతి అయ్యే ఫ్రోజెన్ ష్రింప్ ఈ పరిస్థితి వల్ల తీవ్రంగా ప్రభావితమైందన్నారు. టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడంతో అమెరికా మార్కెట్‌లో భారతీయ సముద్ర ఆహార ఉత్పత్తుల పోటీ సామర్థ్యం గణనీయంగా మెరుగుపడిందని, నిలిచిపోయిన కొత్త ఎగుమతి ఆర్డర్లు తిరిగి ప్రారంభమవుతూ, బాండెడ్ గోదాముల్లో నిల్వ ఉన్న సరుకును విడుదల చేయడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. రాబోయే నెలల్లో అమెరికాకు సముద్ర ఆహార ఎగుమతులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, 202526 రెండో అర్ధభాగంలో ఎగుమతులు టారిఫ్‌కు ముందు ఉన్న స్థాయికి చేరుకునే అవకాశముందని చెప్పారు. ఈ పరిణామంతో సముద్ర ఆహార ప్రాసెసింగ్ రంగంలోని లాభ మార్జిన్లు కూడా మెరుగవుతాయని, అధిక టారిఫ్ కాలంలో 55.5 శాతానికి తగ్గిన ప్రాసెసర్ల మార్జిన్లు టారిఫ్ తగ్గింపు అనంతరం తిరిగి 78 శాతం స్థాయికి చేరే అవకాశముందన్నారు. కేంద్ర బడ్జెట్ - 2026లో సముద్ర ఆహార ప్రాసెసింగ్‌కు అవసరమైన ఇన్‌పుట్స్‌పై కల్పించిన డ్యూటీ రాయితీలు ఈ రంగానికి అదనపు మద్దతును అందించనున్నాయని తెలిపారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను
# కాపాడటం ప్రభుత్వ కర్తవ్యం




**- శ్రీవారి ప్రసాదం నెయ్యి కల్తీని తీవ్రంగా పరిగణిస్తూ దోషులపై కఠిన చర్యలు**
**- స్వల్పకాలిక పరిపాలనా కమిటీని ఏర్పాటు చేసి ఈ అంశాన్ని సమగ్రంగా సమీక్షిస్తాం**
**- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్**

**అమరావతి, ఫిబ్రవరి 3:(లక్ష్యం న్యూస్)**

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కొలువైవున్న తిరుమల తిరుపతి దేస్థానం పవిత్రతను కాపాడటం ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం అని, శ్రీవారి ప్రసాదం నెయ్యి కల్తీని తీవ్రంగా పరిగణిస్తూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని సమగ్రంగా సమీక్షించి సత్వరమే తుది నివేదికను ప్రభుత్వానికిని సమర్పించేందుకు స్వల్పకాలిక పరిపాలనా కమిటీని ప్రభుత్వం నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి, నాదెండ్ల మనోహర్ మరియు సత్యకుమార్ యాదవ్ తో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ నేడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో అజండా అంశాలను ప్రక్కనబెట్టి మరీ తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) లడ్డు ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యిలో జరిగిన కల్తీలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమర్పించిన నివేదికను సమగ్రంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఈ నివేదిక, భారత సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ పర్యవేక్షణలో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా సమర్పించబడినదన్నారు. సిట్ నుండి ప్రభుత్వానికి రెండు పత్రాలు అందాయని, వాటిలో ఒకటి ఇప్పటికే కోర్టులో దాఖలు చేయబడిన చార్జ్ షీట్, మరొకటి ప్రభుత్వానికి ప్రత్యేకంగా పంపిన 11 పేజీల గోప్య నివేదిక అని తెలిపారు. కోర్టు చార్జ్ షీట్‌ను అధికారికంగా కాగ్నిజెన్సు లోకి తీసుకున్న తర్వాతనే అది ప్రభుత్వానికి మరియు సంబంధిత కక్షిదారులకు అందుబాటులోకి రానుందన్నారు. క్యాబినెట్ ముందు ఈ నివేదికను ఉంచి, అందులో పేర్కొన్న ప్రధాన అంశాలు మరియు తేలిన లోపాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగిందన్నారు. ప్రభుత్వానికి అందిన నివేదిక ప్రకారం, నెయ్యి సరఫరా, టెండర్ నిబంధనల సడలింపు, నాణ్యత లోపాలు మరియు తప్పుడు పత్రాల సమర్పణ వంటి తీవ్రమైన అవకతవకలు చోటుచేసుకున్నట్లు తేలిందన్నారు. సిట్ నివేదిక ప్రకారం, 2019 తర్వాత టిటిడి నెయ్యి కొనుగోలు విధానంలో అనవసరమైన సడలింపులు చేయడం ద్వారా నాణ్యతకు విరుద్ధమైన సరఫరాలు జరగడానికి అవకాశం కల్పించబడిందన్నారు. టెండర్ నిబంధనల్లో రూ.250 కోట్ల టర్నోవర్ షరతును రూ.150 కోట్లకు తగ్గించడం, కనీస పాల ప్రొక్యూర్మెంట్ అనుభవం లేకున్నా అర్హత కల్పించడం వంటి చర్యలు ఉద్దేశపూర్వకంగా చేపట్టబడ్డాయని నివేదిక స్పష్టం చేసిందన్నారు. నెయ్యి నమూనాలను పరిశీలించిన చీణఐదీజూూాఖీ ల్యాబ్ నివేదికలో పలు సస్పెక్టెడ్ అడల్టరెంట్స్ (కల్తీ పదార్థాలు) సోయాబీన్, సన్‌ఫ్లవర్, రేప్‌సీడ్, కాటన్‌సీడ్, ఫిష్ ఆయిల్, బీఫ్ టాలో, లార్డ్ మొదలైనవి ఉన్న అవకాశం ఉన్నట్లు తేలిందన్నారు. ఈ నివేదిక ఆధారంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ రోజు ప్రజా వేదికపై ఈ అంశాన్ని ప్రస్తావించారన్నారు.అదే విధంగా టెండర్ నిబంధనలు ఉద్దేశపూర్వకంగా సడలింపులకు గురయ్యాయని, 2022లో జఖీ=× ల్యాబ్ ఇచ్చిన హెచ్చరికలను పట్టించుకోలేదని, సుమారు రూ.58 లక్షల లీటర్ల వరకు కల్తీ నెయ్యి సరఫరా జరిగినట్లు ఈ నివేదికలో వెల్లడించడం జరిగిందన్నారు. టెండర్‌లో పాల్గొన్న కొంత మంది సంస్థల తప్పుడు పత్రాలు సమర్పించి అర్హత పొందినట్లు స్పష్టమైందన్నారు. నివేదికలో ఏ.వి. ధర్మారెడ్డి గారు ), అనిల్‌కుమార్ సింఘాల్ గారు (మాజీ జూ), మరియు ఓ. బాలాజీ గారు వంటి సీనియర్ అధికారుల పేర్లు ప్రస్తావించబడ్డాయన్నారు. వీరు టెండర్ నిబంధనలను సడలించడం మరియు నాణ్యత నియంత్రణలో విఫలమవడం ద్వారా బాధ్యత వహించాల్సినవారుగా సిట్ నివేదికలో పేర్కొనబడ్డారన్నారు. నివేదికలో పేర్కొన్న దోషులపై తగిన చట్టపరమైన మరియు పరిపాలనాత్మక చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు మరల జరగకుండా సంస్థాగత సంస్కరణలు, నాణ్యత నియంత్రణ వ్యవస్థ బలోపేతం చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ అంశాన్ని సమగ్రంగా సమీక్షించడానికి ఒక స్వల్ప కాలిక పరిపాలన కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ కమిటీ నిర్ణీత కాలవ్యవధిలో విచారణ పూర్తి చేసి తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందని మంత్రి తెలిపారు. క్యాబినెట్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారు పేర్కొన్నట్లుగా, తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడటం ప్రభుత్వ పరమ కర్తవ్యమని, శ్రీవారి సేవలో ఏ భక్తుడి విశ్వాసం, భక్తి, పవిత్రత ఏ విధంగానూ దెబ్బతినకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా, శ్రీవారి క్షేత్ర పవిత్రతను కాపాడుతూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవడమే తమ ధ్యేయమని క్యాబినెట్ ఏకగ్రీవంగా అభిప్రాయపడినట్లు ఆయన తెలిపారు. తిరుమల నెయ్యి కల్తీపై క్యాబినెట్ లో సుదీర్ఘ చర్చ‌. మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో, ముందుగా నిర్ణయించబడిన అజెండా అంశాలన్నింటినీ పక్కన పెట్టి, కోట్లాది మంది హిందువుల మనోభావాలను గౌరవిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో చోటుచేసుకున్న నెయ్యి కల్తీ ఘటనపై సిబిఐ సమర్పించిన నివేదికను ముఖ్యమంత్రి గారు సమావేశంలో ఉంచి, దాని పై సుమారు మూడు గంటలపాటు చర్చ నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి పవిత్రతను కాపాడటం, హిందూ భక్తుల విశ్వాసాన్ని రక్షించటం ప్రభుత్వ ధర్మమని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారన్నారు.సిబిఐ నివేదికలో పేర్కొన్న అంశాలపై ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చ జరగగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారుతో సహా మంత్రులు అందరూ తమ తమ అభిప్రాయాలను వివరించారన్నారు.

## అధిక మద్యం ధరలపై
# డిప్యూటీసీఎంసీరియస్..

ఏపీలో లిక్కర్ అమ్మకాల విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు. ఈ విషయంపై లిక్కర్ షాప్ యజమానులకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. ఎక్కువ ధరలకు మద్యం విక్రయించడం నిబంధనలకు విరుద్ధం.. మద్యం దుకాణదారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు అంటూ.. పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. లిక్కర్ షాపుల్లో మద్యం బాటిళ్లు *MRP* కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదు అందిందని.. ఇకనైనా జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరించారు. కాకినాడ జిల్లాతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని.. మద్యం విక్రయాల వ్యవహారంలో దుకాణదారులు.. ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం దుకాణాలపై నిఘా పెట్టి.. అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో పవన్ కల్యాణ్ స్పందించడం చర్చనీయాంశంగా మారిందిప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దుదీనికి కొనసాగింపుగా మద్యం విక్రయాల వ్యవహారంలో దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. సంబంధిత శాఖ అధికారులు మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఈ ట్వీట్ ను ఎక్సైజ్ శాఖ తో పాటుగా ఆ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు ట్యాగ్ చేసారు. దీని ద్వారా మద్యం అధిక ధరలకు విక్రయించే వారి విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొంత కాలంగా ఈ తరహా ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. దీంతో, ఇప్పుడు పవన్ ఈ అంశం పైన స్పందించారు. డిప్యూటీ సీఎం తాజా స్పందనతో ఎక్సైజ్ అధికారులు ఈ విషయంలో ఇప్పుడు ఏ విధంగా స్పందిస్తారు.. ఎలాంటి చర్యలు




తీసుకుంటారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దు

దీనికి కొనసాగింపుగా మద్యం విక్రయాల వ్యవహారంలో దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. సంబంధిత శాఖ అధికారులు మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఈ ట్వీట్ ను ఎక్సైజ్ శాఖ తో పాటుగా ఆ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు ట్యాగ్ చేసారు. దీని ద్వారా మద్యం అధిక ధరలకు విక్రయించే వారి విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొంత కాలంగా ఈ తరహా ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. దీంతో, ఇప్పుడు పవన్ ఈ అంశం పైన స్పందించారు. డిప్యూటీ సీఎం తాజా స్పందనతో ఎక్సైజ్ అధికారులు ఈ విషయంలో ఇప్పుడు ఏ విధంగా స్పందిస్తారు.. ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## పెద్దపులి సంచారంపై
# ప్రజలు ఆందోళన చెందనక్కర్లేదు: మంత్రి కందుల దుర్గేష్

**- రాజానగరం సమీపంలో సంచరిస్తున్న పెద్దపులిని పట్టుకునేందుకు అటవీ శాఖ ముమ్మరంగా గాలింపు ప్రయత్నాలు చేస్తోందని వెల్లడి**
**- బోనులు, ట్రాప్ కెమెరాలు, డ్రోన్లతో అటవీశాఖ అప్రమత్తంగా ఉందని, ప్రజలు, రైతులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి దుర్గేష్ సూచనం**
**- ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజల రక్షణే తమ ప్రాధాన్యత అని మంత్రి దుర్గేష్ వెల్లడి**

**అమరావతి: (లక్ష్యం న్యూస్)**

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం సమీపంలో పెద్ద పులి సంచారంపై ఆందోళన అక్కర్లేదని, పులిని బంధించేందుకు అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ట్రాప్, డ్రోన్ కెమెరాలు, బోనులు ఏర్పాటు చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు సూచించారు. మంగళవారం కేబినెట్ అనంతరం మంత్రి దుర్గేష్ ఈ విషయమై జిల్లా అటవీ శాఖ అధికారితో ఫోన్ లో మాట్లాడారు. పులి సంచారానికి సంబంధించిన తాజా సమాచారాన్ని అడిగి తెలుసుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. గత కొన్ని రోజులుగా తొర్రేడు, సీతానగరం సమీపంలో పులి సంచరిస్తుందని, దాని ఆనవాళ్లు గుర్తించామని, త్వరలోనే పట్టుకుంటామని అధికారి చెప్పారన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఒకసారి పులి సంచారం



చేసిందని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. తగిన జాగ్రత్తలు తీసుకొని త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వెంటనే సంబంధిత ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అటవీ శాఖ పులిని పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సందర్భంగా పెద్దపులి పట్టుబడేంత వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఒంటరిగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లొద్దని, రాత్రి సమయాల్లో పశువుల పాక చుట్టూ ఎక్కువ కాంతినిచ్చే దీపాలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజల రక్షణే తమ ప్రాధాన్యత అని మంత్రి దుర్గేష్ తెలిపారు. త్వరితగతిన పులిని పట్టుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నట్లు మంత్రి దుర్గేష్ ప్రజలకు భరోసానిచ్చారు.

# సంపాదకీయం

## బంగారం, వెండి ధరలు

### ఎందుకు తగ్గుతున్నాయి? ఎందుకు పెరుగుతున్నాయి..?

బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న తరువాత ఒక్కసారిగా పతనం మొదలైంది. ఆ పతనం ఇంకా కొనసాగుతోంది.ప్రపంచ సంక్షోభం కారణంగా గత సంవత్సరం రికార్డు స్థాయిలను తాకినప్పటికీ, గత మూడు, నాలుగు రోజులుగా బంగారం, వెండి ధరలు గణనీయంగా తగ్గాయి. తత్ఫలితంగా, ఈ తగ్గుదల సమయంలో బంగారం, వెండిని కొనడం మంచిదేనా లేదా ధరలు మరింత తగ్గే వరకు వేచి ఉండటం మంచిదా అని పెట్టుబడిదారులు ఆలోచిస్తున్నారు. నిజానికి, ఈ వారం రికార్డు గరిష్టాలను చేరుకున్న తర్వాత బులియన్ మార్కెట్లో గణనీయమైన తగ్గుదల డాలర్ బలోపేతం కావడం, అమెరికా ద్రవ్య విధానంపై పెరుగుతున్న అంచనాల కారణంగా నమ్ముతారు. అంతర్జాతీయంగా ఏర్పడిన అస్థిర పరిస్థితుల మధ్య బంగారంలో పెట్టుబడి పెట్టడం సురక్షితంగా భావించడంతో జనవరిలో పుత్తడి ధరలు కొత్త రికార్డులను తాకాయి.అయితే, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చీఫ్‌గా సెంట్రల్ బ్యాంక్ మాజీ గవర్నర్ కెవిన్ వార్ష్ పేరు ప్రతిపాదించిన తరువాత మార్కెట్లలో లోహాల ధరలు శుక్రవారం పతనం కావడం ప్రారంభమైంది.వార్ష్ పేరును ఫైనాన్షియల్ మార్కెట్లు స్వాగతించాయి. శుక్రవారం అనేక దేశాల కరెన్సీలతో పోల్చినప్పుడు డాలర్ విలువ 1 శాతం పెరిగింది.డాలర్ పుంజుకోవడంతో, 1983 తర్వాత బంగారం ధరల్లో ఒకే రోజు ఈ స్థాయిలో భారీ పతనం నమోదైంది. బంగారం ధర 9 శాతం, వెండి ధర 27శాతం పడిపోయింది.బంగారం, వెండి ధరలు తగ్గడానికి ప్రధాన కారణం ట్రంప్ పరిపాలన అమెరికా ఫెడరల్ రిజర్వ్ అధిపతిగా కెవిన్ వార్ష్‌ను నామినేట్ చేస్తుందనే ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఇది వడ్డీ రేటు తగ్గింపు అంచనాలను పెంచింది, ఇది డాలర్, విలువైన లోహాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపింది. ఇంకా, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, దీర్ఘకాలిక విధాన సంకేతాలు కూడా మార్కెట్‌ను ప్రభావితం చేశాయి.దేశీయంగా, బడ్జెట్ 2026లో బంగారం, వెండికి సంబంధించి ఎటువంటి ప్రధాన ప్రకటనలు లేవు. దేశీయంగా గట్టి మద్దతు ఇచ్చే ప్రకటలు కూడా లేకపోవడం కూడా మరో కారణం. మార్కెట్లు ఇప్పుడు రాబోయే అర్బీఐనిర్ణయాలు, యూఎస్ ఉపాధి డేటా, పిఎంఐ డేటాపై దృష్టి సారించాయి, ఇవి ధరలు స్థిరీకరిస్తాయా లేదా మరింత అస్థిరతను చూస్తాయా అని నిర్ణయిస్తాయి.ప్రస్తుతానికి బంగారం, వెండి ధరల్లో అనిశ్చితి కొనసాగుతుందని నిపుణులు భావిస్తున్నారు. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీనియర్ విశ్లేషకుడు మానవ్ మోడీ ప్రకారం, రాబోయే కాలంలో ఈ లోహాల ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉండవచ్చు, కాబట్టి పెట్టుబడిదారులు జాగ్రత్తగా ముందుకు సాగాలి. ఇంతలో, ఆదివారం వరుసగా రెండో రోజు కూడా తగ్గుదల కొనసాగింది, ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో వెండి ధరలు కిలోగ్రాముకు తొమ్మిది శాతం తగ్గి ?2.65 లక్షలకు చేరుకోగా, బంగారం మూడు శాతం తగ్గి 10 గ్రాములకు ?1.47 లక్షలకు చేరుకుంది.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఓఅచీ)లో మార్చి నెలలో డెలివరీ చేయాల్సిన వెండి ధర లో సర్క్యూట్‌ను తాకింది. ఏఓ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇఃఉ-కమోడిటీ ఒ కరెన్సీ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ ప్రణవ్ మీర్ ప్రకారం, దేశీయ మార్కెట్లో బంగారం దాని ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయి నుంచి దాదాపు 20 శాతం తగ్గింది, వెండి దాదాపు 37 శాతం తగ్గింది, ఇది ఇటీవలి లాభాల బుకింగ్, ధరలలో ర్యాలీ తర్వాత సహజ క్షీణతను ప్రతిబింబిస్తుంది.విలువైన లోహాలకు 2025 అద్భుతమైన సంవత్సరంగా నిలిచింది. 1979 తర్వాత బంగారం అత్యధిక వార్షిక లాభాల్ని నమోదు చేసింది.ట్రంప్ సుంకాల భయాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన షేర్ల ధరలు పెరగవచ్చనే అంచనాలమధ్య ఫైనాన్షియల్ మార్కెట్లలో ఆందోళన ఏర్పడటంతో బంగారం, వెండి ధరలు కొత్త రికార్డుల్ని తాకాయి.బంగారం ధర ఈ ఏడాది జనవరి చివరి నాటికి 5,500 డాలర్లను దాటింది, వెండి ధర కూడా 'ఆల్‌టైమ్ హై'కి చేరింది.2026లో ఫెడరల్ రిజర్వ్ రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించవచ్చని వాల్‌స్ట్రీట్ వర్గాలు భావిస్తున్నాయి. వడ్డీ రేట్లు తగ్గితే బంగారం ఆకర్షణీయ పెట్టుబడిగా మారుతుంది.బంగారం ధరలు పెరగడానికి మరో పెద్ద కారణం లభ్యత. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ట్రేడ్ అసోసియేషన్ ప్రకారం ఇప్పటి వరకు 216,265 టన్నుల బంగారాన్ని మాత్రమే వెలికి తీశారు.కొన్నేళ్ల క్రితం వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేయడం మొదలు పెట్టడంతో బంగారం ధరలు పెరగడం మొదలైంది.అయితే గత ఏడాది కాలంలో అమెరికా సుంకాల వంటి అంతర్జాతీయ పరిణామాలు బంగారాన్ని మరింత ఆకర్షణీయ పెట్టుబడిగా మార్చాయి.
ఆర్థికపరమైన ఆందోళనలు కూడా బంగారం విలువ పెరగడానికి కారణమైనప్పటికీ, పరిస్థితులు చక్కబడినప్పుడు లేదా లాభాలు చాలని ఇన్వెస్టర్లు భావించినప్పుడు ధరలు అంతే తేలిగ్గా పడిపోవచ్చు.అంతర్జాతీయ ఇంధన మార్కెట్లలోనూ ఇదే ట్రెండ్ కొనసాగింది. ముడి చమురు ధర 5 శాతానికి పైగా తగ్గింది.ప్రధాన చమురు ఉత్పత్తి సంస్థలు, యథాతథ స్థితిని కొనసాగించాలని నిర్ణయించడం, అమెరికా ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గొచ్చన్న సంకేతాలు వంటివి చమురు ధరలు తగ్గడానికి కారణాలుగా భావిస్తున్నారు.దీంతో పాటు అమెరికా డాలర్ విలువ పెరగడం కూడా ముడి చమురు ధరల తగ్గుదలపై ప్రభావం చూపింది.చమురు ధరను డాలర్లలో నిర్ణయిస్తారు. డాలర్ విలువ పెరిగే కొద్దీ అమెరికాయేతర దేశాలకు ముడి చమురు మరింత ఖరీదైనదిగా మారుతుంది.

## 41 శాతానికి పెరిగిన స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3, (న్యూస్ పల్స్)

ఫిబ్రవరి 1, 2026న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో 16వ ఆర్థిక కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం అధికారికంగా ఆమోదించింది. డాక్టర్ అరవింద్ పనగారియా నేతృత్వంలోని ఈ కమిషన్, 2026-31 కాలానికి గాను కేంద్ర పన్నుల నుంచి రాష్ట్రాలకు ఇచ్చే వాటాను, నిధుల పంపిణీకి సంబంధించిన కీలక నిర్ణయాలను వెల్లడించింది.16వ ఆర్థిక కమిషన్ రాష్ట్రాల వాటాను 41% వద్దే కొనసాగించాలని సిఫార్సు చేసింది. ఇది 15వ ఆర్థిక కమిషన్ నిర్ణయించిన వాటాకు సమానం. అనేక రాష్ట్రాలు తమ వాటాను 50%కి పెంచాలని కోరినప్పటికీ, కేంద్రం వద్ద ఉన్న ఆర్థిక వనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని కమిషన్ పాత శాతాన్నే కొనసాగించింది.ఒక రాష్ట్రానికి ఎంత వాటా రావాలి అనేది నిర్ణయించడానికి ఈసారి కమిషన్ ఒక సరికొత్త అంశాన్ని చేర్చింది. అదే "రాష్ట్రం యొక్క జీడీపీ సహకారం". దీనివల్ల ఆర్థికంగా మెరుగ్గా రాణిస్తున్న రాష్ట్రాలకు ప్రయోజనం కలుగనుంది.కొత్తగా చేర్చిన జీడీపీ సహకారం మరియు ఇతర నిబంధనల వల్ల దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ వంటి రాష్ట్రాలకు గతంలో కంటే కొంత మెరుగైన ప్రయోజనం కలిగే అవకాశం ఉంది.16వ ఆర్థిక కమిషన్ సిఫార్సులు "పనితీరుకు గుర్తింపు" ఇచ్చేలా ఉన్నాయి. కేవలం జనాభా లేదా వెనుకబాటుతనం మాత్రమే కాకుండా, దేశ అభివృద్ధికి రాష్ట్రాలు ఇచ్చే ఆర్థిక సహకారాన్ని కూడా ప్రాతిపదికగా తీసుకోవడం ఒక చారిత్రక మార్పు.

## బల్లెంగా మారుతున్న అర్జున్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3, (న్యూస్ పల్స్)

అర్జున్. ఆకాశం లో అలుపు అనేది లేకుండా తిరుగుతుంది. తన చూపుతో ఎంతటి చిన్న వస్తువునైనా కనిపెడుతుంది. అది ప్రమాదకరం అని తెలిస్తే వెంటనే నాశనం చేస్తుంది. చూసి రమ్మంటే కాల్చివచ్చి బూడిదను తీసుకొస్తుంది. అలాగని ఇదేమి యుద్ధ విమానం కాదు. ఫైటర్ జెట్ కాదు. ఇంతకీ ఇదేంటంటే..పూర్వకాలంలో యుద్ధాలు చేస్తున్నప్పుడు పక్షులను కూడా వాడుకునేవారు. పక్షుల ద్వారా వర్తమానాలు మాత్రమే కాదు.. శత్రువుల సంబంధించిన స్థావరాలను కూడా గుర్తించేవారు. ఆ స్థావరాలను పక్షుల ద్వారానే నాశనం చేయించేవారు. అప్పట్లో ఆ కాలంలో ఆధునికమైన విమానాలు లేవు కాబట్టి రాజులు పక్షులను తమ యుద్ధ తంత్రాలుగా.. యుద్ధానికి ఉపయోగపడే వస్తువులుగా వాడేవారు.నేటి ఆధునిక కాలంలో అత్యంత సామర్థ్యం ఉన్న విమానాలు.. డ్రోన్లు.. ఇంకా చెప్పాలంటే రకరకాల జెట్ లు యుద్ధాలలో పాలుపంచుకుంటున్నాయి. అయితే ఈ కాలంలో కూడా పక్షులను యుద్ధ రీతులలో.. శత్రువుల స్థావరాలను కనుక్కోవడంలో ఉపయోగిస్తున్నారు. అయితే ఇందులో మన దేశం కూడా ఉంది. మన దేశానికి సంబంధించిన గూఢచారి వ్యవస్థ ఒక గద్దను ఏజెంట్ గా వాడుకుంటున్నది. సహజంగా గద్దలు గూఢచారులుగా వ్యవహరిస్తుంటాయి. వాటికి సరైన శిక్షణ ఇస్తే ఎలాంటి పని అయినా సరే చిటికెలో చేస్తాయి.మన దేశ గూఢచారి వ్యవస్థ శిక్షణ ఇచ్చిన గద్ద పేరు అర్జున్. ఇది దేశ సైనిక వ్యవస్థకు అండగా ఉంటున్నది. శత్రువుల స్థావరాలపై కన్నేస్తుంది. శత్రువుల కదలికలను నిత్యం కనిపెడుతూనే ఉంటుంది. డ్రోన్లను గుర్తించి నిర్వీర్యం చేస్తుంది. దీనిని మనదేశ గూఢచారి వ్యవస్థ ఆకాశరాజు అని పిలుస్తోంది. ఇలాంటి గద్దలు మన దేశ గూఢచారి వ్యవస్థ వద్ద చాలా ఉన్నాయి. అయితే అందులో ఎలక్ట్రానిక్ సదుపాయాలు ఉన్న గద్ద మాత్రం అర్జున్ ఒక్కటే. ఇది సరిహద్దుల వెంబడి ప్రయాణిస్తూ ఉంటుంది. ఆకాశమార్గంలోనే శత్రువుల స్థావరాలను పసిగడుతూ ఉంటుంది. శత్రువులు వదిలిపెట్టే డ్రోన్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తుంది. మనదేశ గూఢచార వ్యవస్థకు చేరవేరుస్తూ ఉంటుంది. కొన్ని సందర్భాలలో వాటిని నిర్వీర్యం చేసి.. కూల్చివేస్తుంది. ముఖ్యంగా సరిహద్దుల్లో తీవ్రవాదులు చొరబాట్లకి ప్రవేశించినప్పుడు.. అర్జున్ పసిగడుతుంది.. ఎప్పటికప్పుడు సమాచారాన్ని సైన్యానికి చేరవేరుస్తుంది.

## దేవునిపై విశ్వాసం, నమ్మకమున్నవారు దారి తప్పరు ప్రత్తిపాటి

**- సన్మార్గంలో నడుస్తూ ప్రజాక్షేమం సమాజ హితానికి పాటుపడతారు.**
**- గత పాలకులు అందుకు విరుద్ధంగా డబ్బు వ్యామోహంతో దైవంతో ఆటలాడారు.**
**- పెద వడ్లపూడి శ్రీ సత్యషిరిడిసాయి 20వ వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట ఫిబ్రవరి - 03 (లక్ష్యం న్యూస్)**
తల్లిదండ్రులపై గౌరవం, దేవుడంటే భయభక్తులు లేనివారు సమాజ విచ్ఛిన్నానికి కారకులు అవుతారని చెప్పడానికి గత పాలకులే నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.మంగళగిరి మండలం పెదవడ్లపూడి కేంద్రంలోని శ్రీ సత్య షిరిడిసాయి మందిర ఇరవై వ వార్షికోత్సవ కార్యక్రమానికి మంగళవారం ఆయన ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. షిరిడిసాయి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రత్తిపాటిని దేవస్థానం కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్తిపాటి గ్రామస్తులు, భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.

**గత పాలకులు తిరుమలను అపవిత్రం చేశారు**

జన్మనిచ్చిన తల్లిదండ్రులపై ప్రేమాభిమానాలు, గౌరవ మర్యాదలు, నమ్మిన దైవంపై అచంచలమైన నమ్మకం, విశ్వాసం, భయభక్తులున్న ఏ మనిషి దారితప్పడని, సన్మార్గంలో తన జీవితాన్ని కొనసాగిస్తూ, ప్రజాక్షేమం సమాజ హితానికి పాటుపడతాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అందుకు విరుద్ధంగా అంతులేని ధనాశ, అహంకారం, అధికార వ్యామోహంతో ప్రవర్తించేవారు, తమ కోరికలు నెరవేర్చుకునేందుకు ఎంతకైనా తెగిస్తారని ఆయన చెప్పారు. గత పాలకులు కేవలం డబ్బు వ్యామోహంతో పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని అవినీతి, రాజకీయ కార్యకలాపాలకు కేంద్రబిందువుగా మార్చి అపవిత్రం చేశారని, చివరకు స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చెయ్యడానికి కూడా వెనుకాడలేదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. చేసిన పాపాలు వారిని ఊరికే వదిలపెట్టవని, జీవితాంతం వాటి తాలూకా ఫలితాలను వారు అనుభవించి తీరాల్సిందేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.శ్రీ సత్య షిరిడిసాయి మందిర ఆలయ నిర్మాణం, నిర్వహణనే సత్కార్యంతో బీజేపీ నాయకులు పాతూరి నాగభూషణం ప్రజలకు ఆధ్యాత్మిక సేవలను అందిస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు.



## 2029లో కూటమినేతలకురిటర్న్ గిఫ్ట్ -మాజీ మంత్రి ,వైసిపి నేతఅనిల్ కుమార్ యాదవ్



**గుంటూరు ఫిబ్రవరి 3 (లక్ష్యం న్యూస్)**
మరో మూడేళ్లు పాటు కూటమి ప్రభుత్వఆటవిక పాలన భరిస్తామని ,అనంతరం రిటర్న్ గిఫ్టులు ప్రారంభిస్తామని మాజీ మంత్రి అనిల్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం సిద్ధార్థ నగర్ లోని మాజీ మంత్రి, రిమాండ్ లో ఉన్న అంబటి రాంబాబునివాసానికి చేరుకొని కుటుంబీకులను ఆయన పరామర్శించారు. అధైర్య పడవ వద్దని, మాజీ సీఎం జగన్ తో పాటు, తమంత అండగా నిలుస్తామనిఅంబటి కుటుంబీకులకు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

**సీఎం, డిప్యూటీ సీఎం ఫ్రస్ట్రేషన్ లో ఉన్నా రన్నారు.**

వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతూ కూటమి నేతలు ఆటవిక పాలనకు తెరలేపారని అన్నారు. ఏపీని రావణకాష్టంగా మార్చారని మండిపడ్డారు. మరో మూడేళ్ల పాటు ఆటవిక పాలనను భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని అన్నారు. కాపు, బీసీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అనిల్ విమర్శించారు. తిరుమల లడ్డూ గురించి దుష్ప్రచారం చేసి అడ్డంగా దొరికేశారని... దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫ్రస్ట్రేషన్ లో ఉన్నారని ఎద్దేవా చేశారు. కూటమి నేతలకు దమ్ముంటే పోలీసు వ్యవస్థను పక్కన పెట్టిరావాలని మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఛాలెంజ్విసిరారు.

## వైసీపీ పార్టీ 11 మంది ఎమ్మెల్యేలతో ఈ నెల 11న జరగనున్న..

కారంపూడి, ఫిబ్రవరి 3( లక్ష్యం న్యూస్)
అసెంబ్లీ సమావేశానికి హాజరైశ్రీవారి లడ్డు కల్తీపై చర్చించాలని డిమాండ్ చేస్తున్న జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బూస రామాంజనేయులు
ఈ నెల 11న జరగనున్న అసెంబ్లీ సమావేశానికి వైసిపి 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరై శ్రీవారి లడ్డు ప్రసాదం సిబిఐ దర్యాప్తు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన సిట్ నివేదిక పైచర్చించాలని సవాల్ విసిరారురాష్ట్రంలో ప్రతి సమస్యకు కులరంగు తో రచ్చ చేయాలని వైసిపి నాయకులు చూస్తున్నారని మండిపడ్డారురాష్ట్రంలో ప్రజలను రెచ్చగొట్టి గొడవలు సృష్టించి అభివృద్ధిని అడ్డుకోవాలని వైసీపీ నాయకుల కుటిల ప్రయత్నాలను కూటమి నాయకులు తిప్పి కొట్టాలనిరాష్ట్ర అభివృద్ధి కోసం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అహర్నిశలు శ్రమిస్తున్నారనిఅన్నారుతిరుమల తిరుపతి దేవాలయాన్ని అదేదో గుడి అదేదో లడ్డు అంటూ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులమనోభావాలు దెబ్బ తినే విధంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన తీరు సనాతనలిధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరిని కించపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారుజనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అసెంబ్లీలో కల్తీ నెయ్యితో లడ్డు తయారీ మరియు సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు అంశాలను చర్చించాలని




తీర్మానించడంఅభినందనీయమని జనసేన పార్టీ మాచర్ల సమన్వయకర్త బూస రామాంజనేయులు పేర్కొన్నారు

## డ్రైనేజ్ కాలువల ప్రారంభోత్సవం



మాట్లాడుతున్న నాయకులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మాచర్ల అభివృద్ధికి శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని, ప్రభుత్వం అత్యధికంగా నిధులు సాధిస్తున్నారని టిడిపి నాయకులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని 16, 17 వార్డుల్లో నిర్మించిన డ్రైనేజ్ కాలువలను మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యాగంటి మల్లికార్జున రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. డ్రైనేజ్ కాలువల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కలుగుతుందని తెలిపారు. మాచర్ల పట్టణం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నదని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బండ్ల బ్రహ్మం , కంభంపాటి చంటి, గాజుల గణేష్, 15వ వార్డు కౌన్సిలర్ కొమర చందు, షేక్ మీరావలి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అనాధ వృద్ధుడికి అంత్యక్రియలు




అంత్యక్రియలకు తీసుకువెళుతున్న ఆనాధ శవం

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
మాచర్ల: పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీలో చేపల మార్కెట్ సమీపంలో యాచక వృత్తితో జీవిస్తున్న గుర్తుతెలియని వృద్ధుడు సోమవారం రాత్రి మృతి చెందిన విషయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ ఎసఐ వెంకట్రావు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపి అతనికి బంధువులు లేరని నిర్ధారించారు. ఈ విషయాన్ని స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ మెట్టు గోవిందరెడ్డికి తెలియజేయగా, ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం ఉదయం వైకుంఠ రథంలో జమ్మలమడుగు రోడ్డులోని హిందూ స్మశాన వాటికకు తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. మానవ సేవే మాధవ సేవ అన్న భావంతో ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సి.హెచ్ రుక్మిణి, టీచర్ గండ్రకోట శివ సుందర వరప్రసాద్, రిటైర్డ్ హెడ్మాస్టర్ ముత్యాల పాపిరెడ్డి, యూత్ సభ్యులు వినయ్, అజయ్ , జూ.హరిబాబు, బ్రహ్మారెడ్డి, పాలకేంద్రం పులిప్రసాదు ,మహిమా సిల్క్ షో రూమ్ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ హెడ్మాస్టర్ అందుగుల చంద్రయ్య, ఆర్ హుస్సేన్, మహమ్మద్ సలాం ఖాన్, గుంటూరు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ట్రాఫిక్, మాదకద్రవ్యాలపై అవగాహన



**విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎసఐ రమేష్**

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
చదువుకునే వయస్సులో చెడు వ్యసనాలకు బానిసైతే ఆ విద్యార్థి భవిష్యత్తు నాశనమవుతుందని పట్టణ ఎసఐ పల్లపు అన్నారు. సబఇన్‌స్పెక్టర్ పల్లపు రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. నూతనంగా అమల్లోకి వచ్చిన చట్టాల గురించి కూడా వివరించారు. ఎసఐ రమేష్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సంఘ వ్యతిరేక కార్యకలాపాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, బాధ్యత గల పౌరులుగా ఎదగాలని తెలిపారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ పఠాన్ నాగూర్ వలి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవభావంతో మెలిగి నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మర్రి వెంకటనారాయణ, ఆంజనేయ శాస్త్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదల పాలిట సంజీవనిగా ముఖ్యమంత్రి సహాయనిధి: ప్రభుత్వ విప్ గణబాబు




**విశాఖపశ్చిమ, లక్ష్యం న్యూస్** ఉత్తరాంధ్ర ఇంచార్జ్ ఫిబ్రవరి 3 : అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ఒక వరప్రదాయినిగా మారిందని ప్రభుత్వ విప్ గణబాబు పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గ కార్యాలయంలో 90, 92 వార్డులకు చెందిన లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖరీదైన వైద్యం సామాన్యులకు భారం కాకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తోందని వెల్లడించారు. ఆపదలో ఉన్న వారికి సత్వరమే ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. అర్హులకే నేరుగా ఆర్థిక సాయం: 90వ వార్డుకు చెందిన గొండేసి యోగా దీపికాకు 21,600/- రూపాయలు, 92వ వార్డుకు చెందిన నీలపు దుర్గా భవానికి 25,574/- రూపాయల విలువైన చెక్కులను అందజేస్తూ బాధితుల కుటుంబాల్లో ధైర్యాన్ని నింపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు రాజకీయాలకు అతీతంగా, పారదర్శక పద్ధతిలో అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి కీలక నేతలు దాడి రమేష్ నాయుడు, యలమంచిలి ప్రసాద్, కంపర ఆనంద్, శరగడం అరుణ్ కుమార్ తదితరులు పాల్గొని ప్రభుత్వ సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

## ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యలను ఖండించిన

# వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు పామర్తి శ్రీనివాసరావు..



మైలవరం,ఫిబ్రవరి :3 (లక్ష్యం ప్రతినిధి )
భావవ్యక్తీకరణ స్వేచ్ఛ దుర్వినియోగం చేసింది మీరు కృష్ణ ప్రసాద్..మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని నయవంచకుడని మాట్లాడావ్..మీ నోటి దూల ఏంటో అందరకీ తెలుసు – మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక, వారి ముందే లకారం.. బూతులు మాట్లాడిన సంగతి మరిచారా..?ఆ వెంకటేశ్వర స్వామి జోలికి వెళ్లి మహాపాపం చేసారు మీ ప్రభుత్వం, ఆయన ఆగ్రహంతో మీ రాజకీయ పతనం ఖాయం..కృష్ణ ప్రసాద్ గుర్తుపెట్టుకోవాలి.జోగి రమేష్ బడుగు బలహీన వర్గాలు నాయకుడే..83 రోజులు జైలు చేసింది మీ అక్రమ కేసుల వలన నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు.గతంలో ఎప్పుడు ఇలాంటి దాడులు మేము చూడలేదు..కేవలం మీరు ఎమ్మెల్యే అయ్యాకే ..ఆనాడు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను వాడుకుని, ఉసుగొలిపి, దేవినేని ఉమా పై దాడులు చేయించి, జైలుకు పంపావు.ఈనాడు తెలుగుదేశం పార్టీ నాయకులను ఉసిగొలిపి జోగి రమేష్ గారి ఇంటి మీద దాడులు చేయించావు.మా నియోజకవర్గంలో ఇలాంటి నీచ సాంస్కృతి మీరు ఎమ్మెల్యే అయ్యాకే జరిగాయి, జరుగుతున్నాయి.ఏంటి జోగి రమేష్ గారి ఇంటి మీద దాడి అని నీకు తెలియదా..? స్వయంగా మీరు మరియు కార్యాలయం నుండి ఫోనులు చేసి దాడికి వెళ్ళమని చెప్పలేదని..అయ్యప్ప స్వామి సాక్షిగా ప్రమాణం చేయండి.ముమ్మాటికీ మీ ప్రోద్బలంతోనే జోగి రమేష్ గారి ఇంటి మీద దాడి జరిగింది.మైలవరం నియోజకవర్గ మండల పార్టీల అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, సొసైటీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, చైర్మన్లు మరియు వివిధ హోదల నాయకులు దాడిలో ఉన్నారు... మీరు చెప్పకుండా, మీకు తెలియకుండా వెళ్ళారా..?మీ మాటలు విని దాడులకు వచ్చిన వారు రానున్న రోజుల్లో చట్టం ముందు సమాధానం చెప్పాలసిందే., శిక్షలకు సిద్ధం కావాల్సిందే.మా నాయకుడు జోగి రమేష్ మీ లోకేష్ గారికి చెప్పినట్టుగా వసంత కృష్ణ ప్రసాదు గారు మీకు మేము చెప్తున్నాం గుర్తుపెట్టుకోండి ఆ ఇంటికి ఈ ఇల్లు ఎంత దూరమో – ఈ ఇంటికి ఆ ఇల్లు అంతే దూరం.మీ అహంకారంతో మీకు వై.యస్.జగన్ గారి పై ఎన్ని వ్యాఖ్యలు చేశారో మా దగ్గర మీరు మాట్లాడిన రికార్డులు అలాగే ఉన్నాయి, సమయం వచ్చినప్పుడు మీ అహంకారానికి ప్రజాక్షేత్రంలో తప్పక బుద్ధి చెబుతాం.చివరగా ఒక్క మాట వసంత వెంకట కృష్ణ ప్రసాదు గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలి, మీకు గౌరవం ఇస్తాం, మీరు కూడా అలాగే హుందాగా ప్రవర్తించండి. అంతే కాని అహంకారంతో దిగజారిపోయి మాట్లాడొద్దు.

# పారిశుద్ధ్య వ్యర్ధాల తరలింపు నిర్మాణ పనులను వేగం చేయండి

గుంటూరుఫిబ్రవరి 3 (లక్ష్యం న్యూస్)
నగరంలో గార్బేజ్ ట్రాన్సఫర్ (జిటిఎస్)ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం ఏటుకూరు రోడ్ లోని జిటిఎస్ నిర్మాణ ప్రాంతం, ఎంఆర్ఎఫ్ సెంటర్, పొన్నూరు రోడ్ లోని వీధి కుక్కల కుటుంబ నియంత్రణ కేంద్రం, బుడంపాడు చెరువులను అధికారులతో కలిసి పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో సేకరించే వ్యర్ధాలను సమర్ధవంతంగా నిర్వహించడానికి జిటిఎస్ లు కీలకమని, అటువంటి వాటి నిర్మాణం వేగంగా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిటిఎస్ లపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఎస్ఈ ని ఆదేశించారు. ఏటుకూరు రోడ్ లోని యార్డ్ లో ఇళ్ల నుండి వచ్చే హానికర వ్యర్ధాలను డిస్పోజ్ చేసే మెషిన్ కి షెడ్ ఏర్పాటు చేయాలని, వుడ్ చిపింగ్ మెషిన్ ని రన్నింగ్ లోకి తీసుకురావాలన్నారు. మెటీరియల్ రికవరీ ఫెసిలిటి సెంటర్ కి ప్రత్యేకంగా షెడ్ ఏర్పాటు చేయాలని ఈఈని ఆదేశించారు. పొన్నూరు రోడ్ లో ఏర్పాటు చేస్తున్న ఏబిసి సెంటర్ ని పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని, త్వరలో సెంటర్ ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం బుడంపాడు చెరువు వాకింగ్ ట్రాక్ ని పరిశీలించి, ట్రాక్ ని గతంలో అర్బన్ గ్రీనింగ్ కార్పోరేషన్ అభివృద్ధి చేసినట్లు తెలుసుకొని, స్థానిక ప్రజల కోరిక మేరకు ట్రాక్ ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు, గతంలో చేపట్టిన పనుల వివరాలను అందించాలని ఈఈని ఆదేశించారు.పర్యటనలో సిపి రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్



శాంతికళ, కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ, డిసిపి సూరజ్, ఈఈలు సుందర్రామిరెడ్డి, విష్ణు, వేణు, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లాలో తొలిసారిగా మచిలీపట్నంలో కార్నియల్ డొనేషన్ సెంటర్ ప్రారంభం

**– త్వరలోనే కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సేవలు అందుబాటులోకి: డా. భానుమూర్తి**







**మచిలీపట్నం, ఫిబ్రవరి 4 లక్ష్యం న్యూస్**
జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం (చీూజదీఎ×)లో భాగంగా కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారిగా మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కార్నియల్ (నేత్ర) డొనేషన్ సెంటర్ను సోమవారం అధికారికంగా ప్రారంభించారు.ఈ కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యుగంధర్, పీవీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. టిటికే రెడ్డి, ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డా. ఆశాలత సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అంధత్వ నివారణాధికారి డా. జి. భానుమూర్తి మాట్లాడుతూ"ఈ ఐ డొనేషన్ సెంటర్ ద్వారా త్వరలోనే పూర్తి స్థాయి నేత్ర నిధి (జుఎవ ధీుఅని) ఏర్పాటు కానుంది. అనంతరం కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అవసరమైన ఆధునిక శస్త్రచికిత్స పరికరాలు అందుబాటులోకి తీసుకువస్తాం" అని తెలిపారు.తదనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో నేత్రదానం ఆవశ్యకతపై వైద్యులు డా. యుగంధర్, డా. ఆశాలత, డా. నిరంజన్, డా. శేషుకుమార్, డా. శ్రీనివాస్, డా. లీలాప్రసాద్ వివరించారు.అగర్వాల్ ఐ హాస్పిటల్ మేనేజర్ రాజీవ్ మాట్లాడుతూ"మరణం సంభవించిన నాలుగు గంటల లోపల సమాచారం అందితే, మా టెక్నీషియన్ బృందం 24 గంటలూ అందుబాటులో ఉండి వెంటనే నేత్రాలను సేకరించి భద్రపరుస్తుంది. ఈ సేవలు కృష్ణా జిల్లా మొత్తం వర్తిస్తాయి" అని చెప్పారు.కార్యక్రమంలో దాదాపు 200 మంది నేత్రదాన ప్రతిజ్ఞ పత్రాలు సమర్పించారు. కార్యక్రమానికి సహకరించిన రోటరీ క్లబ్, స్ఫూర్తి ఫౌండేషన్, కొల్లు ఫౌండేషన్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన ఆసుపత్రి సిబ్బందికి జిల్లా అంధత్వ నివారణాధికారి డా. భానుమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# టమాటా రైతుల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

## కంకిపాడు, ఉయ్యూరు, పడమట రైతు బజార్లకు మోపిదేవి మండల టమాటా



మోపిదేవి:లక్ష్యం న్యూస్ టమాటా రైతుల సమస్యను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరిష్కరించారు. మంగళవారం మోపిదేవి మండలం కోసూరువారిపాలెం గ్రామ సర్పంచ్ కోసూరు అనూష, గ్రామ ప్రముఖులు కోసూరు శివ నాగమల్లేశ్వరరావు అవనిగడ్డలో ఎమ్మెల్యేను కలిసి టమాటా రైతు సమస్యను వివరించారు. ప్రస్తుతం మోపిదేవి మండలం కోసూరువారిపాలెం, నాగాయతిప్ప, ఉత్తర చిరువోలులంక, బొబ్బర్లంక గ్రామాల్లో రోజుకు రెండు వేల బాక్సుల టమాటా ఉత్పత్తి అవుతున్నట్లు తెలిపారు. వీటిలో చల్లపల్లి, మచిలీపట్టణం రైతు బజార్ల డిమాండ్ 500 బాక్సులు మాత్రమేనని తెలిపారు. రాబోయే వారం రోజుల్లో ఈ నాలుగు గ్రామాల నుంచి వచ్చే టమాటా దిగుబడి ఐదు వేల బాక్సులకు పెరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో టమాటా రైతులు ఎదుర్కోబోయే సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లకు ఫోన్ చేసి, ఇక్కడి టమాటా స్టాకును కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాల పరిధిలోని రైతు బజార్లలో విక్రయాలు జరిగేలా రైతులకు సహకరించాలని సూచించారు. వెంటనే అంగీకరించిన అధికారులు మోపిదేవి మండల టమాటా స్టాకును కృష్ణాజిల్లాలోని ఉయ్యూరు, కంకిపాడు రైతు బజార్లు, ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పడమట రైతు బజారులో విక్రయించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. టమాటాకు మార్కెట్ సదుపాయం కల్పించే ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఉద్యానవన శాఖ అధికారి రమేష్ కు ఎమ్మెల్యే సూచించారు. టమాటా రైతుల సమస్యకు తక్షణ పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకు సర్పంచ్ అనూష, శివనాగమల్లేశ్వరరావు ధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చొరవతో అధికారులు ఇచ్చిన అనుమతి మేరకు సాయంత్రం నుంచి పడమట రైతు బజారుకు టమాటా స్టాక్ తరలిస్తున్నట్లు ఉద్యానవన శాఖ అధికారి రమేష్ తెలిపారు.

## వైసీపీ పార్టీ 11 మంది ఎమ్మెల్యేలు 11న జరగనున్న అసెంబ్లీ సమావేశానికి హాజరైశ్రీవారి లడ్డు కల్తీపై చర్చించాలని గడ్డంరాజు డిమాండ్

మచిలీపట్నం లక్ష్యం న్యూస్
ఈ నెల 11న జరగనున్న అసెంబ్లీ సమావేశానికి వైసిపి 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరై శ్రీవారి లడ్డు ప్రసాదం సిబిఐ దర్యాప్తు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన సిట్ నివేదిక పైచర్చించాలని సవాల్ విసిరారురాష్ట్రంలో ప్రతి సమస్యకు కులరంగు తో రచ్చ చేయాలని వైసిపి నాయకులు చూస్తున్నారని మండిపడ్డారులిరాష్ట్రంలో రెచ్చగొట్టి గొడవలు సృష్టించి అభివృద్ధిని అడ్డుకోవాలని వైసీపీ నాయకుల కుటిల ప్రయత్నాలను కూటమి నాయకులు తిప్పి కొట్టాలనిరాష్ట్ర అభివృద్ధి కోసం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్అహర్నిశలు శ్రమిస్తున్నారనిఅన్నారు తిరుమల తిరుపతి దేవాలయాన్ని అదేదో గుడి అదేదో లడ్డు అంటూ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులమనోభావాలు దెబ్బ తినే విధంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన తీరు సనాతనలిధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరిని కించపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారుజనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో కల్తీ నెయ్యితో లడ్డు తయారీ మరియు సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు అంశాలను చర్చించాలని తీర్మానించడంఅభినందనీయమని జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డంరాజు పేర్కొన్నారుమచిలీపట్నం



జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు సెల్ నెంబర్ 9247443754

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె

# జయప్రదం చేయండి....CITU

**– ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలి.....**
**– లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.....**





ఏ కొండూరు,ఫిబ్రవరి :3 (లక్ష్యం ప్రతినిధి )
ఈనెల 12వ తేదీ జరుగు దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా మంగళవారం ఉదయం చంద్రాల ౖానజ డాక్టర్ ప్రియాంక కి సమ్మె నోటీసు అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూదేశవ్యాప్తంగా కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికుల తీవ్రంగా నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు, కార్మికుల పోరాడి సాధించుకున్న 29 లేబర్ చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు, తక్షణమే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోర్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు, ఆశ కార్యకర్తలకు కనీసం 26,000 ఇవ్వాలని, ఏఎన్ఎం జిఎన్ఎమ్ ట్రైనింగ్ పొందిన ఆశ కార్యకర్తలకు ప్రమోషన్స్ ఇవ్వాలని, 10లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న ఆశ కార్యకర్తల పోస్టులు భర్తీ చేయాలని, పని భారం తగ్గించాలని కోరారు, అంతేకాకుండా ఈ సమ్మెలో వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాలు అనేక కార్మిక సంఘాలు పాల్గొంటారని దేశవ్యాప్తంగా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ తీసుకు వచ్చిన రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు లిఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి జ్యోతి, పి.హెచ్.సి కార్యదర్శి కోటా రమణ, కోశాధికారి కళ్యాణి, సుజాత, శైలజ, పుష్ప, తెరెజమ్మ, వెంకమ్మ, సిఐటియు మండల కమిటీ సభ్యులు చంటి తదితరులు పాల్గొన్నారు

## తెలుగు దేశం పార్టీ కేంద్రీయ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నా..



ఎ కొండూరు ఫిబ్రవరి 3 లక్ష్యం ప్రతినిధి
ఎన్టీఆర్ జిల్లావిజయవాడ పార్లమెంట్ పరిధిలో.తిరువూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ తిరువూరు, గంపలగూడెం ,విస్సన్నపేట ఏ. కొండూరు మండల అధ్యక్షులు కార్యదర్శులు బరోతు పీక్ల నాయక్ మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్రీయ కార్యాలయంలో నీ శిక్షణా కార్యక్రమంలో 2 రోజులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్ జాతీయ పోటీలకు

## హనిమిరెడ్డి కళాశాల విద్యార్థులు




జాతీయ పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులు

**మైలవరం, ఫిబ్రవరి :3( లక్ష్యం ప్రతినిధి )**
కృష్ణ యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజ్ ఆధ్వర్యంలో, విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాలల పురుషుల సాఫ్ట్ బాల్ పోటీలలో స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొని జాతీయ స్థాయిలో నిర్వహించే భారత అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి తెలియజేశారు. బి.ఏ మూడో సంవత్సరం చదువుతున్న ఎన్. జగన్ మరియు డి .సీతయ్య లు, బీకాం మూడో సంవత్సరం చదువుతున్న కే. పవన్ కళ్యాణ్ లు ఎల్ హెచ్ ఆర్ కళాశాల నుండి ఎంపిక కావడం జరిగిందని, ఈ జాతీయ పోటీలు మహారాష్ట్ర అమరావతిలోని ఎస్. జి. బి. అమరావతి విశ్వవిద్యాలయంలో ఈ వారం నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపల్ రంగారావు తెలియజేశారు ఈ సందర్భంగా ఎంపికైన కళాశాల విద్యార్థులకు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తమ తమ అభినందనలు తెలియజేశారు

## పాషా ను అభినందించి శాలువాతో సత్కరించిన ఏచురి రాము

**నందిగామ ఫిబ్రవరి 3 లక్ష్యం న్యూస్**
నిన్న విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు గా రెండవ సారి కూడా మన నందిగామకు చెందినవీ. ా. పాషా ఎన్నికైన సందర్భంగానందిగామ పట్టణ టీడీపీ అధ్యక్షులు ఏచూరి రాముపాషా ను అభినందించి శాలువాతో సత్కరించారు



## 6 నుండి వీ.వీ.యం.లో అంతర్జాతీయ నాటకోత్సవాలు ప్రారంభం




**గుంటూరు ఫిబ్రవరి 3 (లక్ష్యం న్యూస్)**
భారత్ రంగ మహోత్సవ్ అంతర్జాతీయ నాటక ఉత్సవం,వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6 నుంచి 10 వ తేదీ వరకు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతాయని వేదిక అధ్యక్షులు ముత్తవరపు సురేష్ బాబు వెల్లడించారు .ఉత్సవ విజయవంతం కోరుతూ రూపొందించిన పోస్టర్లను వేదిక నాయకులతో కలిసి అరండాల్ పేటలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలుగు నాటక రంగ గౌరవాన్ని, భారతీయ నాటక సంప్రదాయాల గొప్పతనాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.అందుకే వేదిక ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా న్యూఢిల్లీ సహకారంతో భారత్ రంగ మహోత్సవ్ అంతర్జాతీయ నాటక ఉత్సవం ను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవం ఫిబ్రవరి 6 వ తేదీ నుంచి 10 వ తేదీ వరకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహిస్తున్నామన్నారు.ప్రతిరోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 9:00 గంటల వరకు నాటక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భూషణ్,పోపూరి నాగేశ్వరరావు,ముత్తవరపు పద్మారావు,పొగర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ పై విద్యార్థినులకు అవగాహన




**చీరాల ఫిబ్రవరి 3 లక్ష్యం న్యూస్:**
చీరాల డి.ఎస్.పి మోయిన్ సూచనలతో పట్టణంలోని నారాయణ కాలేజీ విద్యార్థులతో బుధువారం వన్ టౌన్ సీఐ. సుబ్బారావు, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ సుబ్బారావు శక్తి బృందం ఎస్సై శక్తి యాప్ గురించి వివరిస్తూ ఈ యొక్క యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యొక్క యాప్ ఉపయోగ పడుతుందని వివరించారు. గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని, రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియా లో ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని చెప్తూనే హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112కు కాల్ చేసిన వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ సుబ్బారావు, హెడ్ కానిస్టేబుల్ రామారావు, శక్తిటీం ఎస్ ఐ. ఎ.హరి బాబు, ఈగల్ టీం యస్సై సురేష్, పిసి కే. సుబ్బారావు, కాలేజీ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సూర్యలంకలో సింగపూర్ టీం




బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 3లక్ష్యం న్యూస్:
అమరావతి ఆర్థిక మండలి బాపట్ల జిల్లాలో చేపట్టుతున్న పర్యాటక అభివృద్ధి లో బాగంగా మంగళవారం బాపట్ల మండలం,సూర్యలంక బీచ్ పర్యాటక ప్రాంతాన్ని సింగపూర్ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా భౌగోళిక స్వరూపం, అందుబాటులో ఉన్న వనరులు, పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను సింగపూర్ ప్రభుత్వ అధికారుల బృందానికి జిల్లా కలెక్టర్ వివరించారు.బృందం వెంట బాపట్ల, ఆర్డీఓ పి.గ్లోరియా, సి పి ఓ.ఏ.ఎస్.రాజు,డి పి ఓ.యల్.ప్రభాకర్ రావు, జిల్లా టూరిజం,మత్స్య శాఖ,అధికారులు,బాపట్ల తహశీల్దార్లు సలీమా తదితరులు ఉన్నారు

# రైతు ఆస్థిపై ఫోటో వేసుకున్న ఘనుడు జగన్

## : అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**– చల్లపల్లి మండలం పురిటిగడ్డలో పాస్ బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే**
**– కూటమి ప్రభుత్వం చట్టప్రకారం పాస్ బుక్స్ జారీ చేసింది : ఎమ్మెల్యే**
**– వైసీపీ ప్రభుత్వం మినహా ఏ ప్రభుత్వమూ సీఎం ఫోటోలతో పాస్ బుక్స్ ప్రింట్ వేయలేదు : బుద్ధప్రసాద్**
**– కూటమి ప్రభుత్వం రాజముద్రతో పాస్ బుక్స్ ముద్రించి పాస్ బుక్స్ విలువ పునరుద్ధరించింది : ఎమ్మెల్యే**

**చల్లపల్లి: ఫిబ్రవరి 4 లక్ష్యం న్యూస్**
రైతు ఆస్థి పొలం పట్టాదారు పాస్ పుస్తకాలపై తన ఫోటో వేసుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాత్రమే అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో గ్రామ సచివాలయం వద్ద రైతులకు పట్టాదారు పాస్ బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విచ్చేసి పాస్ పుస్తకాల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చట్టప్రకారం పాస్ బుక్స్ జారీ చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం మినహా ఏ ప్రభుత్వమూ సీఎం ఫోటోలతో పాస్ బుక్స్ ప్రింట్ వేయలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ తన ఫోటోతో జారీ చేసిన పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రద్దు చేసి చట్టప్రకారం ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాలు ముద్రించి పాస్ బుక్స్ విలువ పునరుద్ధరించిందన్నారు. దీంతోపాటు రైతులకు పాస్ పుస్తకాల జారీకి ముందే ఎలాంటి తప్పులు లేకుండా అన్ని వివరాలు సక్రమంగా ఉన్న పాస్ బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు సమర్థవంతమైన రెవిన్యూ సేవలు అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి రమ్య, ఇంచార్జి తహసీల్దార్ జీ.శ్రీలత, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, రీ-సర్వే డీటీ చిన్నం నీలిమ, మాజీ సర్పంచ్ పరుచూరి సురేష్, మాజీ ఎంపీటీసీ దేవభక్తుని గోపాలకృష్ణ, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ముమ్మనేని నానీ, ఎస్ఐ ఆంజనేయులు, రాజులపాటి జగదీష్, వీఆర్ఓలు కళ్లేపల్లి బేబీ, శ్రీనివాస్, ప్రశాంత్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# SV డ్రై క్లీనింగ్ సేవా కార్యక్రమాలు అభినందనీయం.



**కోడూరు ఫిబ్రవరి 4 లక్ష్యం న్యూస్**
SVడ్రైక్లీనింగ్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు.కోడూరు మండల పరిధిలోని హంసలదీవిలో ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా పవిత్ర సింధు స్థానాలకు వచ్చిన భక్తులకు హంసలదీవిలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయం వద్ద ఉచిత మజ్జిగ, త్రాగునీరు పంపిణీ కార్యక్రమాన్ని ూ.ఎ డ్రై క్లీనింగ్ నిర్వాహకుల సహకారంతో ఏర్పాటు చేశారు.పంపిణీ కార్యక్రమాన్ని బండే శ్రీనివాసరావు ప్రారంభించారు. పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు, గ్రామస్తులు దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మజ్జిగను అందజేశారు.తమకు వచ్చిన లాభాలలో కొంత మొత్తాన్ని వెచ్చించి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ూఎ డ్రై క్లీనింగ్ నిర్వాహకులను ఈ సందర్భంగా బండే శ్రీనివాసరావు అభినందించారు.భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా నిర్వాహకులు వెల్లడించారు.

# 12న సమ్మె ఉధృతం

## - ఫెడరేషన్ లను కలిసిన కార్మిక సంఘాల నాయకులు

**విజయవాడ ఫిబ్రవరి 4 లక్ష్యం న్యూస్:** నగరంలోని అన్ని వ్యాపార, వాణిజ్య ఫెడరేషన్ లను కేంద్ర కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు కలిశారు. 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఏపిఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ రావు, రాష్ట్ర కార్యదర్శి రమణలను వారు కార్యాలయంలో కలిసి ఉద్యోగులు భోజన విరామ సమయంలో సమ్మెకు మద్దతు పలకాలని తెలియజేశారు. అందుకు ఏపిఎన్జీఓ నాయకులు సమ్మతించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ నగర నాయకులను కలవగా అంగీకరించారు. కార్యాలయంలోని మేనేజర్ కామేశ్వరరావును కలిసి 12 న జరిగే సమ్మెను వివరిస్తూ వ్రాసిన లేఖను అందజేయటం జరిగింది. ఏపి రెవెన్యూ సర్వీస్, ఆర్టీసీ, మున్సిపల్ ఉద్యోగ ఆసోసియషన్ నాయకులను కలిసి విజ్ఞప్తి చేయటం జరింది. సమ్మెలో వారు కూడా పాల్గొనటం జరుగుతుందన్నారు. నగరంలోని వివిధ ఆసోసియేషన్ నాయకులను కలిసిన వారిలో కేంద్ర కార్మిక సంఘం రాష్ట్ర నాయకులైనా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య, సిఐటియు రాష్ట్ర నాయకులు ఎన్ సిహెచ్ శ్రీనివాస్, ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు కె. పోలారి, ఎఐటియుటిసి రాష్ట్ర అధ్యక్షులు సుధీర్, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు ఉన్నారు.

# డైవర్షన్ రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదు.

**చల్లపల్లి ఫిబ్రవరి 4 లక్ష్యం న్యూస్**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు సానుభూతి కోసం డైవర్ట్ రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని నారా లోకేష్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు ఘాటుగా విమర్శించారు. చల్లపల్లి మండలం మేకావారిపాలెం గ్రామంలోని స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టిడిపి నేతలు దుర్మార్గాలు చేయరన్నారు. వైసీపీ నేతలు నోటికి వచ్చినట్టు మాట్లాడినా, తమ అధినేత న్యాయపరంగా ముందుకు వెళుతున్నారే గాని వారిని ఏమి అనడం లేదన్నారు. వారు చేసిన తప్పులే వారి రాజకీయ జీవితాలను బలి తీసుకున్నాయని వైసీపీ నేతలను ఉద్దేశించి అన్నారు. కల్తీ మద్యం, దొంగ బియ్యం వ్యాపారం చేసే నేతలు తమ నేతలను దూషిస్తున్నారని దుయ్యబట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ప్రభుత్వంలో జరిగిన కల్తీ నెయ్యి పై సిట్ నివేదిక ఇస్తే, ఆ విషయాన్ని డైవర్ట్ చేయడం కోసం అంబటి రాంబాబు, జోగి రమేష్ లు ప్రయత్నిస్తున్నారన్నారు. తమ యువ నేత నారా లోకేష్ కు చిప్ పోయిందని జోగి రమేష్ అనడంపై శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జైలు జీవితం గడిపి, అక్రమ మద్యంపై వచ్చే ఆదాయం పోయేటప్పటికీ జోగి రమేష్ కే చిప్ పోయి, మతిభ్రమించి మాట్లాడుతున్నారని తెలిపారు. అలాగే రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తే రాష్ట్రంలో పెద్ద మొత్తానికి వస్తున్న పెట్టుబడులు, కోకొల్లలుగా వస్తున్న పరిశ్రమలు రావనే నెపంతో వైసీపీ నేతలు ఉన్నారన్నారు. యువత భవిష్యత్తును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాశనం చేస్తోందని, పెట్టుబడిదారులను భయభ్రాంతులకు గురి చేయడం కోసమే గొడవలు చేస్తున్నారని ఆరోపించారు.
జోగి రమేష్ తన ఇంటిపై తానే దాడులు చేయించుకున్నారన్నారు. జోగి రమేష్ వ్యాఖ్యలకు ధర్నా చేయడానికి మాత్రమే టిడిపి శ్రేణులు రమేష్ ఇంటి వద్దకు వెళ్లారని తెలిపారు. జోగి రమేష్ బీసీలలో పుట్టడం బీసీ కులాల దురదృష్టకరమన్నారు. గౌతు లచ్చన్న వంటి మహోన్నత వ్యక్తులు బీసీలలో పుట్టారన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలే బ్రాండ్ అంబాసిడర్లని పేర్కొన్నారు. లా అండ్ ఆర్డర్, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమములకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని కొనియాడారు. కుల రాజకీయాలు చేస్తూ, అంబటి రాంబాబును మహానేత వంగవీటి మోహన రంగాతో పోల్చడం సరికాదన్నారు. 11 సీట్లకు పరిమితం చేసిన వైసీపీకి బుద్ధి లేకుండా ప్రవర్తిస్తుందంటూ విమర్శించారు.



# గుడి బోరింగుకు మరమ్మత్తులు




**ఫిబ్రవరి 3 లక్ష్యం న్యూస్:**
నాగవరపు అమ్మ గుడి వద్ద ఉన్న బోరింగ్ పంపు కొద్దికాలం క్రితం చెడిపోవటంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. భక్తుల ఇబ్బందులను గమనించిన ఎస్ కొండ టిడిపి నాయకులు కూనపురెడ్డి సుబ్బారావు, మానవత దృక్పథంతో తన సొంత డబ్బులతో బోరింగును రిపేర్ చేయించి పలువురి మన్ననలు పొందారు. వివరాల్లోకి వెళితేసింగరాయకొండ – కందుకూరు రోడ్డులో ఉన్న నాగారమ్మ గుడి వద్ద త్రాగు నీటి బోరింగ్ కొన్ని రోజులుగా చెడిపోయి గుడికి వచ్చే భక్తులు నీటి సమస్యతో తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గమనించిన యస్.కొండ మండల టీడీపీ సీనియర్ నాయకులు కూనపరెడ్డి సుబ్బారావు స్పందించి తన సొంత నిధులు వెచ్చించి మంగళవారం బోరింగ్‌కు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా పలువురు సుబ్బారావు ను అభినందించారు.

# పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేత

**పెదకాకాని, ఫిబ్రవరి 3. లక్ష్యం న్యూస్:**
మండలం పరిధిలోని నంబూరు గ్రామలోని విజయభాస్కర్ నగర్ కు పడమర ప్రక్కగా ఉన్న గుంటూరు ఛానల్ కాలువ కు తూర్పున ఉన్న కట్ట పై పెరిగి ఉన్న చెట్లను తొలగించి, బలహీనంగా ఉన్న కాలువ కట్ట కు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు కాలువ పై ఉన్న వంతెన వద్ద నుండి విజయభాస్కర్ నగర్ చివర వరకు కాలువ కట్ట పొడవు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టవలసినదిగా నంబూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి కి విజయభాస్కర్ నగర్ కాలనీవాసుల మంగళవారం సంతకములతో కూడిన వినతిపత్రం అందించడం జరిగినది. ఈ విషయంపై కార్యదర్శి స్పందించి వెంటనే కాలువ కట్ట పై ఉన్న చెట్లను తొలగించి మరమ్మత్తులు చేపడతామని హామీ ఇవ్వడం తో పాటు రోడ్డు నిర్మాణానికి చేపట్టవలసిన తగు చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పుప్పాల సత్యనారాయణ (బుజ్జి) కూసం నాగిరెడ్డి, ఆర్దల బాజీ బాబు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వారాహి అమ్మవారి సంకీర్తన ఉత్సవం



**కొల్లిపర ఫిబ్రవరి 03 (లక్ష్యం న్యూస్)**
కొల్లిపర మండలంలోని కుంచవరం గ్రామంలో శ్రీ వారాహి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పుత్తూరు వెంకట ఆదిలక్ష్మి గారి శిష్య బృందం చే భక్తి కీర్తన ఆలపించి పూజ శ్రీ పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి బాలస్వామి వారి పర్యవేక్షణలో అమ్మవారి ప్రత్యేక పూజలు జరిపించి అమ్మవారి విశిష్టతను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపకులు తన్నీరు శ్రీనివాస్ బాబు, శ్రీమతి నాగమల్లేశ్వరి యోగ గురువు ముద్దాభక్తుని రమణయ్య, పెనుగొండ ప్రమీల, కుంచవరం గ్రామ సెక్రెటరీ అయినా అడపాల వెంకట నాగేశ్వరావు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి విశిష్ట పూజలు జరిపించి, స్వామివారి ఆశీస్సులు ఆశీస్సులు అందుకున్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తి కీర్తనలు ఆలపించి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.

# యల్.బి.ఆర్.సి.ఈ లో అంతర్-రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం








మైలవరం,ఫిబ్రవరి: 3 (లక్ష్యం ప్రతినిధి )
కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న, మై భారత్ (వీ దీష్టుతీఫ్) కార్యక్రమం భాగంగా లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో అంతర్-రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం(03-02-2026 నుండి 07-02-2026) ఐదు రోజుల పాటు జరుగనుంది. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా స్టేట్ యన్.యస్.యస్ ఆఫీసర్ డా.యమ్.సుధాకర్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల యువత మధ్య సాంస్కృతిక అవగాహన, జాతీయ సమగ్రతను మరియు 'ఏకభారతం-శ్రేష్ఠ భారతం' స్ఫూర్తిని పెంపొందించడానికి రూపొందించబడింది. ఈ కార్యక్రమం ద్వారా యువకులు వేరే రాష్ట్రాల సంస్కృతులు, సాంప్రదాయాలు, జీవనశైలి మరియు సామాజిక-ఆర్థిక అంశాలను ప్రత్యక్షంగా అనుభవిస్తారు అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్.ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్ర నుండి 37 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు, వారికి ఆంధ్ర రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, భాష, సామాజిక జీవన విధానం గురించి అవగాహన పొందుతారు . కేరళ రాష్ట్ర నుండి వచ్చిన యువతతో పరస్పర సంభాషణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వర్క్షాపులు, చర్చా వేదికల ద్వారా జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యత మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోనున్నారు మరియు ఆంధ్రలోని చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత గల ప్రాంతాలను సందర్శించి, రాష్ట్ర అభివృద్ధి నమూనాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల అమలు విధానాలపై అవగాహన పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా యువ అధికారి శ్రీ సుంకర రాము మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి భావన, భిన్నత్వం లో ఏకత్వం అనే ఆలోచన మరింత బలపడిందని, ఇలాంటి కార్యక్రమాలు యువతను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మై భారత్ కోఆర్డినేటర్ వినోద్ ఎన్టీఆర్ జిల్లా యన్.యస్.యస్. ఆఫీసర్ డా.రమేష్ ఎ.పి.యస్.యస్.డి.సి. కళాశాల అసిస్టెంట్ యన్.యస్.యస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, శీలం ఉమా మహేశ్వర రెడ్డి మరియు కేరళ రాష్ట్ర విద్యార్థిని, విద్యార్థులు మరియు కళాశాల యన్.యస్.యస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# కోడూరు మండల గౌడ సంఘం తరపున కాగిత రామారావు ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు కి ఘన నివాళి

– ప్రపంచ తెలుగు మహాసభల రూపశిల్పి మండలి వెంకటకృష్ణారావు





**కోడూరు ఫిబ్రవరి 4 లక్ష్యం న్యూస్**
కోడూరు ప్రధాన సెంటర్లో ఎం వి కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన, కాగిత రామారావు, చలపాటి బాబురావు, దావు రాజాబాబు, తాగిత నాగేశ్వరావు, పరిశే వెంకటేశ్వరరావు, చిన్న శ్రీనివాసరావు, దావు బాబురావు, బెల్లంకొండ సుబ్బయ్య, పెద్ది బాబురావు, కాగిత నారాయణలి

మాజీ ఉమ్మడి రాష్ట్ర మంత్రివర్యులు దివిసీమ గాంధీ తెలుగు జాతిరత్నం, మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కాగిత రామారావు మాట్లాడుతూ. 2025 ఆగస్టు 4 నుంచి, 2026 ఆగస్టు 4 వరకు ఏ ఒక్క రోజు కూడా క్రమం తప్పకుండా ఎం వి కృష్ణారావు గారి శతజయంతి ఉత్సవాలను జరుపుతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అంతేకాకుండా దివిసీమ ఉప్పెన సమయంలో దేశ నలుమూలల నుంచి ఎన్నో స్వచ్ఛంద సేవా సంస్థలను తీసుకొచ్చి దివిసీమ పునర్నిర్మాణంలో ఆయన కృషి దివిసీమ ప్రజలు ఎన్ని దశాబ్దాలు అయినా గుర్తుపెట్టుకుంటారని మండల కృష్ణారావు గారి గురించి ఈ తరం వారు కూడా గొప్పగా చెప్పుకుంటారని అన్నారు. 1975లో ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాదులో నిర్వహించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలుగు భాష సంస్కృతులను ప్రపంచవ్యాప్తంగా వ్యాపింప చేయడానికి ఆయన కృషి మరువలేనిది. ఎంవి కృష్ణారావు, విలువలతో కూడిన రాజకీయం ఆయన సొంతం, హోందతనానికి నిజాయితీకి మారుపేరుగా ఉండేవారు. ఆయన కుమారుడు మండలి బుద్ధ ప్రసాద్, గారు కూడా తండ్రి బాటలోనే నడుస్తూ రాజకీయాల్లో మరియు తెలుగు భాష సేవలో కొనసాగుతున్నారు అని కాగిత రామారావు వివరించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు, మర్రే గంగయ్య, తెలుగుదేశం సీనియర్ నాయకులు బడే గాంధీ, మాజీ కే డి సి సి బ్యాంక్ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు,అయ్యప్ప స్వామి గుడి చైర్మన్ బడే భవనారాయణ, లింగారెడ్డి పాలెం పిఎసిఎస్ చైర్మన్ కోట సుబ్బారావు, పూతబోయిన రత్నకుమార్, కోడూరు పి ఎ సి ఎస్ డైరెక్టర్ మల్లా వెంకటేశ్వరరావు,మాజీ డిసీ చైర్మన్ గుడిసేవ సూర్యనారాయణ, కోడూరు నీటి సంఘాల వైస్ ప్రెసిడెంట్ బచ్చు పూర్ణచంద్రరావు, విశంచెట్టి సాయిబాబు, గుడివాకా జనార్దనరావు, అప్పికట్ల వినోద్, వడ్డీ రామారావు, బడే కృష్ణ, బడే పండు, పరిశే వెంకటేశ్వరావు కాగిత రామారావు, మరియు జనసేన తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు కార్యకర్తలు మండలి అభిమానులు ఆటో యూనియన్ వర్కర్స్ పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో ఔషధ మాఫియా చలగాటం

గుంటూరు:ఫిబ్రవరి 3 (లక్ష్యం న్యూస్ )
రాష్ట్రంలో మెడికల్ మాఫియా అడ్డగోలుగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి తీవ్రంగా విమర్శించారు. గుంటూరు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్వో) కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఫార్మాసిస్టులు లేకుండానే అనేక మెడికల్ షాపుల్లో మందులు విక్రయిస్తున్నారని, దీనిపై సంబంధిత అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయడం లేదని ఆరోపించారు. నాసిరకం, నకిలీ మందుల విక్రయంతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోందన్నారు.మెడికల్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 14న మెడికల్ మాఫియా ఆగడాలకు నిరసనగా జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న సీపీఐ ఆందోళనను పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, నగర కార్యవర్గ సభ్యులు బి. వెంకటేశ్వర రెడ్డి, చల్లా మరియదాసు తదితరులు పాల్గొన్నారు.



# స్పెల్ బి పోటీలలో ఎస్ ఎస్ కే విద్యార్థుల జయకేతనం

మైలవరం, ఫిబ్రవరి 3 (లక్ష్యం ప్రతినిధి ):
ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్స) డెమొక్రటిక్ నిర్వహించిన స్పెల్ బి పోటీలలో ఎస్ ఎస్ కే విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. స్థానిక వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో జరిగిన ఈ పోటీలలో జి కొండూరు, మైలవరం, ఏ కొండూరు, రెడ్డిగూడెం మండలాల స్థాయిలోని విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో స్థానిక ఎస్ ఎస్ కే ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని,



విద్యార్థులు 16 మంది తమ ప్రతిభను కనపరిచి విజేతలుగా నిలిచారు. వీరంతా జిల్లా స్థాయిలో త్వరలో జరిగే స్పెల్ బి పోటీలలో పాల్గొంటారని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి మోహనరావు తెలియజేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులందరినీ మోహనరావు తోపాటు పాఠశాల కరస్పాండెంట్ భావన అభినందించి వారికి బహుమతులు ప్రతిభ సర్టిఫికెట్లను అందజేశారు. వీరికి శిక్షణ ఇచ్చిన టీచర్లను వారికి సహకరించిన సిబ్బందిని సైతం అభినందించారు.

# సౌత్ జోన్ పరిధి క్రీడా పోటీలలో ఎస్ఎస్ కే విద్యార్థుల ప్రతిభ




మైలవరం, ఫిబ్రవరి 3: ( లక్ష్యం ప్రతినిధి): నెల్లూరులోని సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన అండర్ 14 మినీ సౌత్ జోన్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో స్థానిక ఎస్ ఎస్ కే ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు రన్నర్స్ గా నిలిచారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో స్థానిక ఎస్ఎస్ కే విద్యార్థులు ఆరుగురు పాల్గొన్నారు. ఎన్టీఆర్, కృష్ణ జిల్లాలలో ఉన్న 14 మంది ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ టీం తరపున ఎంపిక చేశారు. అందులో స్థానిక ఎస్ ఎస్ కే ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుండి ఆరుగురు క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ టీం తరపున ఆడారు. ఈ పోటీలలో ప్రతిభ కనపరిచిన ఈ ఆరుగురు క్రీడాకారులను స్థానిక ఎస్ ఎస్ కే ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ గొల్లపూడి మోహనరావు, కరస్పాండెంట్ భావన అభినందించి వారికి మెడల్స్ ప్రతిభ సర్టిఫికెట్స్ అందించి అభినందించారు. ఈ విద్యార్థులను క్రీడలలో రాణించే విధంగా శిక్షణ ఇచ్చిన తుపాకుల కిషోర్ ను కూడా గొల్లపూడి మోహన్ రావు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జీవహింస, రక్తపాతం శ్రేయస్కరం కాదు

## ( బుద్ధునితో తన ప్రయాణం నాటకంలో అంబేద్కర్ )





తెనాలి,( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో ) భూమిపై జన్మించిన ప్రతిప్రాణి జీవించాలనే ఆశయంతో ఉంటాయని,హింసను, రక్తపాతాన్ని విడనాడాలని, ప్రాణం విలువలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, సోమవారం రేపల్లె ఏవీఎస్ కళ్యాణ మండపంలో ప్రదర్శించిన బుద్ధునితో తన ప్రయాణం, నాటకంలో అంబేద్కర్ పాత్రధారి, ఆయన పోరాట పటిమ ఆశయాలను, ఉటంకించారు. బుద్ధుని కాలంలో రోహిణి నది జలాలపై, ప్రకటించిన యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ, ఇందువల్ల రక్తపాతం జరిగి మానవ ప్రాణికోటి,అశువులు బాస్తుందని, అంతటి మహాపాతకాన్ని, తాను సమర్థించనని, బుద్ధుని పాత్ర ధారి వివరించారు. కొసల రాజ్యాన్ని పాలిస్తున్న శుద్ధోధనుడు బుద్ధుని మాటలతో ఏకీభవిస్తాడు. నాటకంలో కుమారుడు చనిపోయిన దుఃఖంతో ఓ మహిళ తన బిడ్డ మృతదేహాన్ని తీసుకువచ్చి బ్రతికించమని, కన్నీటితో మొరపెట్టుకుంటుంది. తప్పకుండా ఆశయం నెరవేరుస్తానని, అందుకు ఊళ్లోకి వెళ్లి, కాసిని నల్లని ఆవాలు తీసుకురావాలని, ఆ ఆ ఇంట్లో చావు అనేది ఉండకూడదు అని, బుద్ధుడు కోరతాడు, కొడుకును బ్రతికించుకునే ఆత్రుతతో ఆ మహిళ ఊళ్లోకి వెళ్లి ఆవాలు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తే, ప్రతి ఇంటిలో చావు అనేది, ఉందని తెలుసుకుని, బుద్ధుడు తనకు సత్యాన్వేషణ కలిగించి, జ్ఞానంతో కళ్ళు తెరిపించాడని, అంటుంది. బుద్ధుని జ్ఞానానికి ముగ్ధుడైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, రక్తపాతానికి జీవహింసకు, వ్యతిరేకంగా పోరాడిన, ఆశయమే తనకు మార్గమని, భారతదేశంలో తన జాతులు అవమానాలు, అంటరానితనంతో హింసల పాలవుతున్నారని, వారికోసం తన జీవితాన్ని, ఫణంగా పెడుతున్నానని, భారత ప్రజలకు, తన స్వజాతీయుల స్వేచ్ఛ సమానత్వం, సోదర భావంతో ఉండాలనే ఆశయంతో హక్కుల కోసం పోరాడిన, అంశాలను, నాటకంలో పొందుపరిచి,తన చివరి మజిలీలో "బుద్ధుని తో తన ప్రయాణం "మార్గాన్ని అనుసరించిన ఘట్టాలను విశదీకరించి, నాటకం ముగించారు. ఈ కార్యక్రమానికి బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా బాపట్ల జిల్లా అధ్యక్షుడు దారం సాంబశివరావు,పట్టణ ఎస్.ఐ. రాజశేఖర్, గోవర్ధన్, దేవ సహాయం, కంచర్ల రవిబాబు, ప్రముఖ అంబేద్కరిస్టులు, పెద్ద ఎత్తున హాజరు కాగా, హాలు పూర్తిగా నిండిపోయింది.న్యాయవాదులు కె.కె. బుద్ధ, జి. సురేష్ బుద్ధ, పలువురు బుద్ధిష్టులు పాళీ భాషలో ప్రతిజ్ఞ చేశారు, తొలుత అంబేద్కర్ బుద్ధుడి, విగ్రహాలకు, పూల మాలలు అలంకరించి, ఘన నివాళులు అర్పించారు.

# జాతీయస్థాయిలో కొండవీడు ఉత్సవాల నిర్వహణపై చర్చ జరగాలి ప్రత్తిపాటి

5న పట్టణంలో నిర్వహించే ఉత్సవాల కర్టెన్ రైజర్ ప్రత్యేక 2.కె రన్ భారీస్థాయిలో విజయవంతం కావాలి.

ఆర్డీవో, ఇతర అధికారులతో కొండవీడు ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన మాజీమంత్రి

**చిలకలూరిపేట ఫిబ్రవరి – 03 (లక్ష్యం న్యూస్)**
ఏడు,ఎనిమిది తేదీల్లో భారీ ఎత్తున నిర్వహించనున్న కొండవీడు ఉత్సవాల నిర్వహణపై జాతీయస్థాయిలో చర్చ జరగాలని, ప్రజలు ముఖ్యంగా పర్యాటకులు తమ జీవితానికి సరిపడా సరికొత్త అనుభూతులతో ఉత్సవాలను ఆస్వాదించాలని, అందుకు తగిన ఏర్పాట్లలో ఎక్కడా చిన్నలోపం తలెత్తడానికి వీల్లేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన తన నివాసంలో స్థానిక ఆర్డీవో ఇతర అధికారులు, వివిధ శాఖల ప్రధానాధికారులతో కొండవీడు ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఉత్సవాలకు వచ్చేవారు కొండవీడు మార్గంలో కాలుమోపింది మొదలు తిరిగి వెళ్లేవరకు తమ మనసు నిండా ప్రభుత్వం నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాల ఆనందాన్నే నింపుకోవాలని, అందుకు తగినట్టుగా అన్నిశాఖల యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఉత్సవాలకు అతిథులుగా వచ్చే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రధాన నాయకుల పర్యటన, కార్యక్రమాల్లో ఎక్కడా ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. ఆర్టీసి అధికారులు పర్యాటకుల్ని కొండపైకి తరలించి, కిందకు తీసుకురావడంలో ప్రణాళికాబద్ధంగా నిబద్ధతతో పనిచేయాలన్నారు. పర్యాటకులకు అవసరమైన తాగునీరు, ఆహారం, ఇతరత్రా ఏర్పాట్లలో యంత్రాంగం మనసుపెట్టి పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులు, కూటమినాయకులతో కలిసి కొండవీడు ఫెస్ట్ -2026 గోడ పత్రికలు, ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, ఎమ్మార్వోలు విజయ శ్రీ, మహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, పర్యాటకశాఖ అధికారి నాయుడమ్మ, ఆర్టీసీ ఆర్ఎం అజిత్ కుమారి, నాయకులు నాగండ్ల రాంబాబు, కొత్తూరి ప్రదీప్, తుబాటి శ్రీహరి, వినాయక ట్రస్టు సభ్యులు మణి, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు జిల్లా కలెక్టర్..



**కృష్ణా మచిలీపట్నం 999**
సోమవారం కలెక్టరేట్ లో చాంబర్ నందు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తో కలిసి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధ్యక్షతన జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.



## గంజాలవారిపాలెం అగ్ని బాధిత కుటుంబానికి లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ చేయూత.



**మచిలీపట్నం, ఫిబ్రవరి 3 999**

పెడన నియోజకవర్గం గూడూరు మండలం గంజాలవారిపాలెంలో జనవరి 23వ తారీకు సాయంత్రం గ్యాస్ లీకేజ్ తో సర్వస్వం కోల్పోయిన కారు డ్రైవర్ పేరం విజయ్ కుమార్(38) కుటుంబానికి మంగళవారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరఫున న్యాయవాదులు లంకిశెట్టి బాలాజీ, లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ చేయూత అందించారు. గంజాల వారిపాలెం చెందిన పేరం విజయ్ కుమార్ తన భార్య ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నాడు. జనవరి 23 తారీకు సాయంత్రం ఇంటిలో గ్యాస్ లీకేజ్ కావడంతో ఇల్లు మొత్తం కాలిపోయింది. పిల్లలు పుస్తకాలతో సహా మొత్తం అగ్నికి ఆహుతి అయిపోయింది.రెండు లక్షలకు పైగా నష్టం కలిగింది. కుటుంబ సభ్యులు ప్రాణాలతో బయటపడ్డారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సహాయ కార్యక్రమాన్ని మచిలీపట్నంలో ఏర్పాటు చేసింది. బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులు, బట్టలు, బియ్యం, వంట సోమాగ్రి,నగదును అందించారు. చలమలశెట్టి చారిటబుల్ చారిటబుల్ ట్రస్ట్ సహాయం అందించిందని మిగిలిన స్వచ్ఛంద సంస్థలు దాతలు కూడా బాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వ నిధులతో బాధిత కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేసి అందించాలని జిల్లా కలెక్టర్ ను బాలాజీ కోరారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా వెంకట సుబ్బారావు పేరం రాజు, కొల్లా వెంకట రాంబాబు, కోమిరిపాలెం శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## తోట తిరుపతిరావు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు.

**మైలవరం, ఫిబ్రవరి: 3 (లక్ష్యం ప్రతినిధి )**

తెదేపా నాయకుడు సురేష్ పై వైకాపా గంజాయి సభ్యుని దాడి అని తెదేపా నాయకులుచేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మైలవరం మండలం వెల్వడం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు తోట తిరుపతిరావు పేర్కొన్నారు. తెదేపా నాయకులు ఆరోపిస్తున్న వ్యక్తి తెలుగుదేశం పార్టీకి చెందిన వారేనని, దానిని వైసిపి పార్టీకి అంటగట్టి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.వాస్తవాలు తెలుసుకోకుండా తెదేపా నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఎక్కడ ఏది జరిగిన వైసిపి వారి మీదకు రుద్దటం తెలుగుదేశం పార్టీ వారికి పరిపాటి అయిందని, తెదేపా నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపుతున్నారని అందులో భాగంగానే తెదేపా నాయకుడిని పట్టుకొని వైసీపీ నాయకుడని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఆధారాలుంటే నిరూపించాలని తోట తిరుపతిరావు అన్నారు.

## ఆంధ్ర గోవాగా బాపట్ల - కలెక్టర్









**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 3 లక్ష్యం న్యూస్:**

రానున్న ఐదేళ్లలో బాపట్ల పర్యాటక హబ్ గా మారనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. అమరావతి ఆర్థిక మండలిలో భాగంగా జిల్లాలో అభివృద్ధి చేస్తున్న పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు సింగపూర్ ప్రభుత్వ అధికారుల బృందం మంగళవారం జిల్లాకు చేరుకుంది. బాపట్ల జిల్లా భౌగోళిక స్వరూపం, వ్యవసాయ, ఆక్వా సాగుపై ఆధారపడిన పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులు, పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధిత వివరాలను సింగపూర్ ప్రభుత్వ అధికారుల బృందానికి కలెక్టర్ వివరించారు. కోస్తా తీర ప్రాంతమైన బాపట్ల జిల్లాకు వ్యవసాయం, ఆక్వా రంగాల ద్వారా ఏడాది టర్నోవర్(ఏడాది అమ్మకాల విలువ) రూ.77,579 కోట్లు ఉందని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లా ప్రజల తలసరి ఆదాయం రూ.రెండు లక్షల 42 వేల 502 లు ఉందన్నారు. వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ బాపట్ల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రస్తుతం 20 మండలాలు ఉన్న జిల్లా 12 లక్షల 90 వేల 893 మంది జనాభాతో విస్తరించి ఉందని కలెక్టర్ చెప్పారు. 892 కిలోమీటర్ల మేర ప్రధానమైన రహదారులు ఉండగా, 357కిలోమీటర్లు రాష్ట్రీయ రహదారులు ఉన్నాయన్నారు. జల వనరులు అధికంగా ఉన్న బాపట్ల జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని మాస్టర్ ప్లాన్ రూపొందించామన్నారు. 5 బీచ్ లు అనుసంధానిస్తూ రహదారులు నిర్మించడం ఇందులో భాగమన్నారు. గుంటూరు నుంచి నిజాంపట్నంకు, పిడుగురాళ్ల నుంచి చీరాల వాడరేవుకు జాతీయ రహదారులు నిర్మాణంలో ఉన్నాయన్నారు.స్వదేశీ దర్శన్ 2.0 ప్రాజెక్టు పేరుతో రూ.97.52 కోట్లతో సూర్యలంక బీచ్ ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. హౌస్ బోటింగ్ ద్వారా పర్యాటకులు 5 కిలోమీటర్లు బోట్ లో ప్రయాణించేలా పేరలి కెనాల్ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కెనాల్ మడ అడవుల మధ్యలో వెళ్తుందని, దీంతో పర్యాటకులు మరింత ఆహ్లాదం, అనుభూతి పొందేలా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి అత్యధికంగా పర్యాటకులు వస్తారని వివరించారు. హైదరాబాదు నుంచి బాపట్ల వరకు కారవాన్ ఏర్పాటు జరిగిందన్నారు. అత్యంత తక్కువ ధరలోనే పర్యాటకులు సందర్శించే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. సూర్యలంక బీచ్ వద్ద రెండు కిలోమీటర్ల విస్తీర్ణంలో పర్యాటక ప్రాంతంగా మరింత అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతి అత్యంత సమీపంలో ఉన్నందున సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. దీంతో పర్యాటకులు సంఖ్య మరింత పెరగనుందన్నారు. ఒక్కొక్క వ్యక్తికి 55 లీటర్ల చొప్పున సురక్షితమైన తాగునీటిని ట్యాప్ కనెక్షన్ల ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి 18 మండలాలకు జలవనరులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా బాపట్లలో 4.21 లక్షల మెట్రిక్ టన్నుల ఆక్వా ఉత్పత్తి జరుగుతుందని, ఆక్వా సాగు విస్తీర్ణం రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా ఆరవ స్థానంలో నిలిచిందన్నారు. దేశంలో గోవా బీచ్ మాదిరిగా బాపట్ల సూర్యలంక బీచ్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం అభినందనీయమని దక్షిణాసియా మిడ్డిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా, సింగపూర్ మినిస్ట్రీ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చాంగ్ తెలిపారు. అమరావతి ఆర్థిక మండలి అభివృద్ధిలో భాగంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో అధికారుల భాగస్వామ్యం అమోఘం అన్నారు. జల వనరులు జిల్లాలో ఉన్నప్పటికీ పర్యాటక ప్రాంతంలో తాగునీరు సమృద్ధిగా సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలతో ముందుకు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. పి పి టి ద్వారా అభివృద్ధిపై రూపొందించిన ప్రణాళిక చాలా బాగుందన్నారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి జల వనరులను తెచ్చేందుకు సిద్ధం చేసిన ప్రణాళిక అద్భుతంగా ఉందని, ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆక్వా ఉత్పత్తులు బాపట్లలో అత్యధికంగా ఉండడం, ఇక్కడ నుంచి అమెరికా దేశానికి సైతం ఎగుమతి చేయడం అభినందనీయమన్నారు. అక్కడి ప్రభుత్వం నుంచి నేరుగా క్రయవిక్రయాలు జరుగుతున్నాయా...? లేదా ఏజెంట్లు, బయ్యర్లు వస్తున్నారా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్య సంపద అధికంగా ఉత్పత్తి జరుగుతున్న నేపథ్యంలో నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయా, ప్రాసెసింగ్ యూనిట్లు సామర్థ్యంపై వివరాలు తెలుసుకున్నారు. బాపట్ల సూర్యలంకకు కారవాన్ ఏర్పాటు కావడం చాలా శుభ పరిణామం అన్నారు. బీచ్ ల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో సింగపూర్ ఎకానమిక్ కన్సల్టెంట్ ప్రైస్ సీఈవో చూతోక హిమ్, సింగపూర్ కోపరేషన్ ఎంటర్ ప్రైజ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ త్యాలైన్ చీవో, సింగపూర్ సస్టైనబిలిటీ స్టాటజిక్ ప్రాజెక్ట్ సీనియర్ మేనేజర్ నిషశర్ధ, రాష్ట్ర ఆర్థిక ఘనంగా శాఖ డైరెక్టర్ బి గోపాల్, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చీరాల న్యాయవాదికి అంతర్జాతీయ హోదా




INTERNATIONAL HUMAN RIGHTS COMMISSION - IHRC GENEVA

Consultative Status With The United Nations Economic & Social Council, ECOSOC

Dr. K. Rajanandan Vignan

APPOINTMENT ORDER

Accountability:
You will report to the National President and work in close coordination with the Joint General Secretary.

Termination Clause:
IHRC-Geneva reserves the right to suspend or terminate your appointment at any time, in accordance with organizational policies, for unsatisfactory performance, misconduct or activities contrary to the organization's objectives.

Please confirm acceptance by signing and returning a copy of this letter.

Congratulations on your appointment!

Dr. Kundavaram Rajanandan Vignan
National President
International Ambassador
IHRC-Geneva, Indian National Chapter

8247838760, 8500850280 www.ihrc-geneva.org @IHRCNATIONAL vignan_rk Ihrc India
nationalpresidentihrcindia@gmail.com

(చీరాల) బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 3 లక్ష్యం న్యూస్:

చీరాలకి చెందిన న్యాయవాది రాజేశ్వరి చేబ్రోలునుఅంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ఐ హెచ్ ఆర్ సి జెనీవా ఇండియన్ నేషనల్ చాప్టర్‌కు జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు ఐ హెచ్ ఆర్ సి జెనీవా భారత జాతీయ అధ్యక్షుడు,అంతర్జాతీయ రాయబారి డాక్టర్ కె. రాజానందన్ విజ్ఞాన్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక మండలి తో సంప్రదింపుల హోదా కలిగి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హై కమిషనర్ కార్యాలయం తో అనుబంధంగా పనిచేస్తున్న ఐ హెచ్ ఆర్ సి,జెనీవా మానవ హక్కుల పరిరక్షణ, శాంతి ప్రోత్సాహానికి కట్టుబడి ఉన్న ప్రపంచవ్యాప్త సంస్థగా గుర్తింపు పొందింది.రాజేశ్వరి చేబ్రోలు నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని, ఆమె పదవీకాలం రెండేళ్లుగా ఉంటుందని పనితీరు సంతృప్తికరంగా ఉంటే పునరుద్ధరణకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐ హెచ్ ఆర్ సి జెనీవా ఆమె నియామకానికి అభినందనలు తెలియజేసింది.మానవ హక్కుల పరిరక్షణ దిశగా ఆమె సేవలు సంస్థకు మరింత బలాన్ని చేకూరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేసింది.

## ప్రతి క్షణం విలువైనదిగా భావించి విద్యార్థులు చదువుకోవాలి

**- అతిథులకు బంతిపూలతో ఘన స్వాగతం పలికిన వికాస్ స్కూల్ విట్ విద్యార్థినిలు**
**- దుశ్యాలువ,పూలదండలతో మాజీ ఐఏఎస్ బాలలతను ఘనంగా సత్కరించిన వికాస్ స్కూల్ డైరెక్టర్ పవన్**
**- జ్యోతి ప్రజ్వలన లో పాల్గొన్న మాజీ ఐఏఎస్ బాలలత**
**- నిరంతర కృషి పట్టుదలతో సాధన చేస్తే ఎంతటి విజయమైన సాధ్యమేనని మాజీ ఐఏఎస్ బాలలత**
**- విద్యార్థులు మైలవరపు కృష్ణ తేజ ఐఏఎస్ ను ఆదర్శంగా తీసుకోవాలి.**
**- విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు తెలియజేసిన లాయిడ్ అధినేత అజయ్ విక్రం**

**చిలకలూరిపేట,ఫిబ్రవరి - 3 (లక్ష్యం న్యూస్)**

పట్టణంలోని చౌత్రా సెంటర్ నందు ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆర్యవైశ్య కళ్యాణమండపంలో సోమవారం మధ్యాహ్నం వికాస్ స్కూల్స్ (రైట్ ప్లేస్ ఫర్ సక్సెస్), విట్ (ది స్కూల్) నందు 9 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ధనిక భారత్ విద్యాసంస్థల డైరెక్టర్ మాజీ ఐఏఎస్ అధికారి, సి ఏ బి,

ఐ.ఏ.ఎస్ అకాడమీ వ్యవస్థాపకురాలు మల్లవరపు బాలలత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఐఏఎస్ బాలలత, ధనిక్ భారత విద్యాసంస్థల డైరెక్టర్ కందిమల్ల సాంబశివరావు, ది లాయిడ్ గ్రూప్ ఇనిషియేటివ్ అధినేత అజయ్ విక్రం హాజరయ్యారు. తదనంతరం వికాస్ స్కూల్ ,విట్ విద్యార్థినీలు బంతిపూలతో మల్లవరపు బాలలత కు పాదాభివందనం చేస్తూ ఘన స్వాగతం పలికారు. వికాస్ స్కూల్స్ డైరెక్టర్ పవన్ దుశ్యాలవ, పూలదండలతో మాజీ ఐఏఎస్ బాలలత, అతిథులను ఘనంగా సత్కరించారు.తదనంతరం జ్యోతి ప్రజ్వలన లో పాల్గొని జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ బాలలత మాట్లాడుతూ నిరంతర కృషి పట్టుదలతో సాధన చేస్తే ఎంతటి విజయమైన సాధ్యమేనని మాజీ ఐఏఎస్ అధికారి సీఏబి ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకురాలు మల్లవరపు బాలలత అన్నారు. చిలకలూరిపేట వంటి చిన్న పట్టణం నుంచి ఐఏఎస్ గా ఎంపికై ప్రస్తుతం కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న మైలవరపు కృష్ణ తేజను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు ఆమె




సూచించారు.మార్చిలో జరుగునున్న పదవ తరగతి పరీక్షల దృష్టిలో పెట్టుకొని ప్రతి క్షణాన్ని విలువైనదిగా భావించి చదువుకోవాలని ఆమె తెలిపారు.తన జీవితానుభవాలను పంచుకుంటూ ఆమె 11వ తేట పోలియో వ్యాధి కారణంగా శారీరక వైకల్యం ఎదురైనప్పటికీ ఆత్మస్థైర్యంతో రెండుసార్లు సివిల్స్ లో ర్యాంకు సాధించాను అన్నారు.కార్యక్రమంలో వికాస్ స్కూల్స్ డైరెక్టర్ పవన్, ధనిక భారత విద్యాసంస్థల డైరెక్టర్ కందిమల్ల సాంబశివరావు అజయ్ విక్రమ్ పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పార్టీల కాలం...

విజయవాడ, ఫిబ్రవరి 3, (న్యూస్ పల్స్)

ఏపీలో జాతీయ పార్టీల కంటే ప్రాంతీయ పార్టీల హవా నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని దశాబ్దాల కాలం ఏలింది. దానికి 1983లో బ్రేక్ పడింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో ప్రాంతీయ పార్టీల హవా ప్రారంభం అయింది. కానీ 2014 వరకు ప్రాంతీయ పార్టీగా ఉన్న తెలుగుదేశం వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టు పరిస్థితి ఉండేది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం, బిజెపి, వామపక్షాలు, ఎంఐఎం రాజకీయం చేసేవి. తరువాత కెసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ఆవిర్భవించింది. చిరంజీవి నేతృత్వంలోని ప్రజారాజ్యం, జయప్రకాష్ నారాయణ నేతృత్వంలోని లోక్సత్తా.. ఇలా చాలా పార్టీలు వచ్చాయి. కానీ రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో జాతీయ పార్టీలు పక్కకు వెళ్లిపోయాయి. ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన, వైయస్సార్ కాంగ్రెస్, బిజెపి క్రియాశీలక పార్టీలు గా ఉన్నాయి. అయితే మరో మూడు ప్రాంతీయ పార్టీలు రానున్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే అంతటి స్పేస్ ఏపీ రాజకీయాల్లో ఉంటుందా? అనే ప్రశ్న మాత్రం వినిపిస్తోంది. కానీ అవసరాలు, ఆకాంక్షల కోసం మూడు పార్టీలు ఏర్పాటు అవుతాయని పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం ఉంది.. అయితే అది కేవలం ప్రచారమా? నిజంగా కార్యరూపం దాల్చే అవకాశం ఉందా? కాలమే నిర్ణయించనుంది.మాజీ ఐపీఎస్ అధికారి ఏపీ వెంకటేశ్వరరావు నూతన రాజకీయ పార్టీ కోసం సన్నాహాలు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఐఏఎస్ అధికారిగా ఉన్న ఆయన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తీవ్ర అన్యాయానికి గురయ్యారు. అంతకుముందు చంద్రబాబు ప్రభుత్వానికి ప్రయోజనం కల్పించేందుకు వైసిపికి దెబ్బ కొట్టారని జగన్ అనుమానించారు. అందుకే వైసిపి హయాంలో వెంకటేశ్వరరావును పక్కనపెట్టారు. చివరకు ప్రమోషన్ రోజునే పదవీ విరమణ చేసుకోవాల్సి వచ్చింది. అయితే తనకు నష్టపరిచిన జగన్మోహన్ రెడ్డి విషయంలో కూటమి ప్రభుత్వం మెతక వైఖరి ప్రదర్శిస్తోందని వెంకటేశ్వరరావు లో ఒక బాధ ఉంది. పైగా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆయన ప్రయత్నాలు చేశారని.. వర్కౌట్ కాలేదని ప్రచారం నడుస్తోంది. అందుకే సొంత పార్టీ ఏర్పాటు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా చంద్రబాబు అంటే ఇష్టపడని కమ్మ సామాజిక వర్గం నేతలు, బ్యూరోక్రాసివ్యవస్థలో పనిచేసిన మాజీ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త పార్టీ పెడతానని చాలా రోజుల కిందటే ప్రకటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 నేతగా ఎదిగిన ఆయన పార్టీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వంతో పాటు రాజ్యసభ పదవిని సైతం వదులుకున్నారు. ఆయనకు కూటమి పార్టీలో ఛాన్స్ లేదు. బిజెపిలో చేరే విషయంలో టిడిపి నుంచి అభ్యంతరాలు ఉన్నాయి. అందుకే ఆయన ఇప్పుడు సొంత పార్టీ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా సొంత మీడియాను ఏర్పాటు చేసి తర్వాత పార్టీని ప్రారంభిస్తారని సమాచారం. జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని ఇష్టపడని రెడ్డి సామాజిక వర్గం నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. మొత్తానికి అయితే ఇద్దరు అధినేతలను విభేదించే వారితో ఈ రెండు పార్టీల ఏర్పాటుకు రంగం సిద్ధం అవుతుండడం విశేషం

# ట్రంప్ అభిశంసన...?

న్యూయార్క్, ఫిబ్రవరి 3,లక్ష్యం న్యూస్:

అగ్రరాజ్యం అమెరికాలో ఆ దేశ అధ్యక్షుడిపై ప్రజల్లో రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతోంది. ఏడాదిలోనే ట్రంప్ గ్రాఫ్ గతంలో ఎరికీ లేనంతగా పడిపోయింది. మరోవైపు న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో ట్రంప్ బలపర్చిన అభ్యర్థి ఓడిపోయారు. ఇక ట్రంప్ పాలనలో ఇప్పటికే నెలరోజులు షట్‌డౌన్ అయిన అమెరికా మరోమారు అదే ప్రమాదం అంచున ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా ప్రతినిధుల సభలో డెమోక్రాట్లు డొనాల్డ్ ట్రంప్‌పై మరో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. మార్చి 31 లోపు దీన్ని సాధించాలని ప్రణాళిక రూపొందించారు. అల్ గ్రీన్ వంటి నేతలు ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు.రెండో మారు అధికారంలోకి వచ్చిన ట్రంప్ చర్యలు, తీసుకుంటున్న నిర్ణయాలు, రూపొందిస్తున్న చట్టాలు ఏవీ ప్రజామోదయోగ్యంగా ఉండడం లేదు. అక్రమ వలసదారులపై దళాలు, మిన్నెసోటా కాల్పుల ఘటనలు హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వైఫల్యాన్ని హైలైట్ చేశాయి. సుంకాల వల్ల ధరల ఆకాశంగమనం చిన్న వ్యాపారాలు, పౌరుల్లో అసంతృప్తి పెంచింది. మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైయ్యేందుకు ట్రంప్ ప్లాన్ చేస్తున్నారని, రాజ్యాంగం సవరించే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.రిపబ్లికన్ ఆధిపత్య సభలో డెమోక్రాట్లు మెజారిటీ లేకపోవడంతో, పార్టీలోని ట్రంప్ వ్యతిరేకుల మద్దతు కోరుతున్నారు. ట్రంప్ చర్యలు స్వంత పార్టీలో కూడా అసహనాన్ని రేకెత్తిస్తోంది. దీంతో అభిశంసనకు రిపబ్లికన్ సభ్యులు మద్దతు ఇస్తారని భావిస్తున్నారు. ఈ అభిశంసనను 2026



మధ్యంతర ఎన్నికలకు ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. ట్రంప్ అధికారంతో ఎన్నికలపై ప్రభావం చూపించకుండా ఆపాలని భావిస్తున్నారు. మరోవైపు ట్రంప్ తన సపోర్టర్లను అప్రమత్తం చేస్తూ, మెజారిటీ కోల్పోతే ప్రతీకార చర్యలు తీసుకుంటారిని భావిస్తున్నారు.ప్రతినిధుల సభలో తీర్మానం ఆమోదమైనా, సెనెట్‌లో రిపబ్లికన్ బలంతో ట్రంప్ పదవి కోల్పోయే అవకాశం తక్కువ. అయితే, ఈ రాజకీయ రచ్చ ట్రంప్ ఇమేజ్‌ను దెబ్బతీస్తుంది. లేదా పార్టీలో చీలిక తెస్తుంది. మార్చి 31 డెడ్‌లైన్ ఒత్తిడి పెంచే ఎత్తుగడగానే కనిపిస్తోంది

# ఎంపీల పనితీరుపై సమగ్ర నివేదికలు

గుంటూరు ఫిబ్రవరి 3, లక్ష్యం న్యూస్:
తెలుగుదేశం పార్టీలో సంస్థాగత క్రమశిక్షణను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. ఇప్పటివరకు ఎమ్మెల్యేలు, మండల స్థాయి నాయకులకు బాధ్యతలు అప్పగిస్తూ వారి పనితీరును సమీక్షించిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇప్పుడు అదే విధానాన్ని ఎంపీలకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. ప్రజలతో నేరుగా అనుసంధానం పెంచడం, సమస్యల పరిష్కారంలో వేగం తీసుకురావడం ఈ చర్యల వెనుక ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. ఈ నిర్ణయానికి అనుగుణంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎదురైన సమస్యలు, గత 15 నెలల కాలంలో పరిష్కరించిన అంశాలపై ఎంపీలు సమగ్ర నివేదికలు ఇవ్వాల్సి ఉంటుందని పార్టీ ఆదేశించింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు ఎలా పరిష్కారమయ్యాయి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి ఏవి అనే వివరాలను స్పష్టంగా పొందుపరచాలని సూచించింది. దీనితో పాటు పార్లమెంటు సమావేశాల్లో ఎంపీలు ప్రస్తావించిన అంశాలు, వాటికి కేటాయించిన సమయం, ఆ చర్చల వల్ల నియోజకవర్గానికి వచ్చిన ప్రయోజనాలు వంటి విషయాలనూ వివరించాలని కోరుతోంది. ఇకపై ఎమ్మెల్యేలతో నిర్వహిస్తున్న ముఖాముఖి సమావేశాల మాదిరిగానే ఎంపీలతో కూడా నేరుగా సమావేశాలు నిర్వహించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. ఈ సమావేశాల్లో ప్రజలతో నాయకులు ఎలా మమేకమవుతున్నారు, క్షేత్రస్థాయిలో వారి పాత్ర ఎంత ప్రభావవంతంగా ఉంది అనే అంశాలను ప్రత్యేకంగా పరిశీలించనున్నారు. సమస్యల పరిష్కారంలో చూపిస్తున్న చొరవ, ప్రజల మధ్య గడుపుతున్న సమయం, పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం వంటి విషయాలు ఈ సమీక్షలో కీలకంగా మారనున్నాయి. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజల మూడ్ ఎలా మారుతోంది అనే అంశాన్ని కూడా పార్టీ గమనిస్తోంది. అందుకు తగ్గట్టుగా నాయకుల పనితీరును మలచాలనే ఆలోచనతో ఈ సమీక్షా విధానాన్ని అమలు చేస్తున్నారు. ముఖ్యంగా ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న అంతర్గత విభేదాలు పార్టీకి నష్టం కలిగిస్తున్నాయని అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి వివాదాలకు తావు లేకుండా స్పష్టమైన బాధ్యతలు, సమన్వయం ఉండాలనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకుంటున్నారు. నారా లోకేష్ నేతృత్వంలో పార్టీ భవిష్యత్తు వ్యూహాలు రూపొందుతున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎంపీలతో ప్రత్యక్ష సమావేశాల ద్వారా వారు ఎదుర్కొంటున్న సంస్థాగత సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నది ప్రధాన ఉద్దేశ్యం. ఈ విధానంతో నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలం పెరుగుతుందని, నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని ఆశిస్తున్నారు. ఎంపీలను కూడా క్రమశిక్షణతో పనిచేసేలా "లైన్‌లో" పెట్టాలన్న ఈ ప్రయత్నం ఎంతవరకు విజయవంతమవుతుందో రాబోయే రోజుల్లో స్పష్టమవుతుందని రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

# గేమ్ ఛేంజర్ కాబోతున్న ఎర్త్ కారిడార్

నెల్లూరు ఫిబ్రవరి 3, లక్ష్యం న్యూస్:
కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో ఏపీకి గుడ్ న్యూస్ వినిపించింది. ఏపీతో పాటుగా మరో నాలుగు రాష్ట్రాలలో రేర్ ఎర్త్ కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. రేర్ ఎర్త్ కారిడార్ ప్రాజెక్టు ఏపీకి గేమ్ ఛేంజర్ అవుతుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఏపీలోని కోస్టల్ కారిడార్ వెంట ఉన్న ఖనిజాలు, తీర ప్రాంతం, పోర్టులతో అనుసంధానం.. ఏపీని అరుదైన ఖనిజాల అన్వేషణకు గమ్యస్థానంగా మార్చుతుందంటున్నారు. 2026-27 కేంద్ర బడ్జెట్‌లో నాలుగు రాష్ట్రాలలో రేర్ ఎర్త్ కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నాలుగు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఉంది. దీంతో ఏపీ పాలిట గేమ్ ఛేంజర్‌గా రేర్ ఎర్త్ కారిడార్ మారుతుందని అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అరుదైన భూలోహాలు, ఖనిజాల అన్వేషణకు హబ్‌గా మారుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం ప్రభుత్వం నుంచి విధానపరంగా, ఆర్థికంగా సహకారం లభించే అవకాశాలు ఉండటంతో ఆంధ్రప్రదేశ్ భారతదేశ ఖనిజ భద్రతను బలోపేతం చేయడంతో పాటు, భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలను సృష్టించగలదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు ఉన్న కోస్టల్ కారిడార్ వెంట ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ఖనిజాల అన్వేషణ కోసం చర్యలు మొదలుపెట్టింది. ఇందుకోసం 16 వేల హెక్టార్ల భూమిని కూడా కేటాయించారు. కోస్టల్ కారిడార్ ప్రాంతంలో మోనజైట్, ఇల్మనైట్, రూటైల్, జిర్కాన్, గార్నెట్ వంటి ఖనిజాలు ఉన్నాయని అధికారులు చెప్తున్నారు. అరుదైన రేర్ ఎర్త్ ఆక్సైడ్లు (55?60 శాతం) థోరియం (8?10 శాతం) అధిక సాంద్రతలో ఉన్నాయంటున్నారు. ఇవి అడ్వాన్స్ టెక్నాలజీకి సంబంధించిన అత్యంత కీలకమైన ముడి పదార్థాలుగా చెప్తున్నారు. మరోవైపు ఖనిజాల అన్వేషణకు సంబంధించి ఇప్పటికే ఓ ప్రైవేట్ సంస్థకు టెండర్లు కూడా కేటాయించారు. వేయి హెక్టార్ల వరకూ అనుమతి మంజూరు చేశారు. దీనికి అదనంగా మరో నాలుగు వేల హెక్టార్లలో ఖనిజాల అన్వేషణకు కేంద్రం అనుమతి కోరుతున్నట్లు రెవెన్యూ, మైన్స్ అండ్ జియాలజీ కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా వెల్లడించారు. అనుమతులు పొందిన తర్వాత మిగిలిన 11 వేల హెక్టార్లలో కార్యకలాపాలను దశలవారీగా వేగవంతం చేస్తామన్నారు. మరోపైపు ఖనిజాల తవ్వకం, ఎగుమతులు మాత్రమే కాకుండా వాటికి అదనపు విలువను జోడించడం ద్వారా మరింత ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న పొడవైన తీరప్రాంతం, పోర్టులతో అనుసంధానం, విస్తరిస్తున్న పారిశ్రామిక కారిడార్లు కూడా రేర్ ఎర్త్ కారిడార్‌కు కలిసివస్తాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా కేంద్రం బడ్జెట్‌లో ప్రకటించిన ఈ రేర్ ఎర్త్ కారిడార్ ఏపీకి గేమ్ ఛేంజర్‌గా అవకాశం ఉందని చెప్తున్నారు.

# అరకు కాఫీకి సర్కారీ ప్రమోషన్

విశాఖపట్టణం, ఫిబ్రవరి 3, లక్ష్యం న్యూస్:
ఏపీ ప్రభుత్వం కాఫీ రైతులకు శుభవార్త వినిపించింది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కాఫీ రైతులకు తీపికబురు వినిపించింది. అల్లూరి జిల్లాలోని గూడెం కొత్తవీధి, జి. మాడుగుల మండలాల్లో ఎకో కాఫీ పల్పింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం రూ.7 కోట్లు నిధులు విడుదల చేసింది. దీంతో కాఫీ పల్పింగ్ కేంద్రాల నిర్మాణ పనులు మొదలుపెట్టారు. గూడెం కొత్తవీధిలో మెషీన్ల సాయంతో భూమిని చదును చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాఫీ రైతుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎకో కాఫీ పల్పింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని జి.మాడుగుల, గూడెం కొత్త వీధి మండలాలలో వీటిని ఏర్పాటు చేయనున్నారు. వాస్తవానికి ఈ ప్రాంతంలో ఎకో కాఫీ పల్పింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఎప్పుడో ప్రణాళికలు రచించారు. అయితే క్షేత్రస్థాయిలో ఆచరణకు నోచుకోలేదు. నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ రెండుచోట్లా ఎకో కాఫీ పల్పింగ్ కేంద్రాల నిర్మాణం కోసం ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.7 కోట్లు నిధులు విడుదల చేయడంతో పల్పింగ్ కేంద్రాల నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. మరోవైపు ఎకో కాఫీ పల్పింగ్ కేంద్రాల నిర్మాణం కోసం జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు కూడా ఉపయోగిస్తున్నారు. 80 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్స్ నిర్మించనున్నారు. మరోవైపు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావటంతో ఎకో కాఫీ పల్పింగ్ కేంద్రాల నిర్మాణ పనులు మొదలయ్యాయి. గూడెం కొత్తవీధిలో ఎకో కాఫీ పల్పింగ్ కేంద్రం వద్ద భూమిని చదును చేసే ప్రక్రియ ప్రారంభించారు. యంత్రాల సాయంతో భూమిని చదును చేస్తున్నారు. గూడెం కొత్తవీధిలో పల్పింగ్ కేంద్రం రక్షణ గోడ కోసం రూ.40 లక్షలు ఖర్చు చేస్తున్నారు. మరోవైపు మన్యం ప్రాంతంలో కాఫీ తోటల సాగు ఎక్కువ. మన్యంలో సుమారుగా రెండున్నర లక్షల ఎకరాలలో కాఫీ పంట సాగవుతోంది. కాఫీ తోటలపై ఆధారపడి లక్షకుపైగా కుటుంబాలు జీవిస్తున్నాయి. ఇక్కడి నుంచి సుమారుగా రూ.200 కోట్ల వరకూ కాఫీ వ్యాపారం జరుగుతోంది. మరోవైపు అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న విషయం తెలిసిందే. ప్రభుత్వం కూడా అరకు కాఫీని ఇదే రీతిలో ప్రమోట్ చేస్తూ వస్తోంది. ఇందులో భాగంగానే ఈ ఎకో కాఫీ పల్పింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించేందుకు నిధులు విడుదల చేశారు. దీంతో నిర్మాణ పనులు మొదలయ్యాయి. నిర్దేశిత గడువులోగా ఈ పనులు పూర్తిచేస్తామని అధికారులు చెప్తున్నారు.

# మళ్లీ పడిపోయిన టమాటా ధరలు

**తిరుపతి, ఫిబ్రవరి 3,** లక్ష్యం న్యూస్:
ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి టమాటా ధరలు భారీగా పడిపోయాయి. పంటను మార్కెట్‌లకు తీసుకొచ్చిన రైతులు ధరలు పతనం కావడంతో ఆందోళనలో ఉన్నారు. కనీసం కోత, రవాణా ఖర్చులకు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు టమాటా కోతను వాయిదా వేశారు. రాష్ట్రంలోని మార్కెట్‌లలో మరీ దారుణంగా కేజీ టమాటా ధర రూ.5 నుంచి రూ.10లోపే ఉందని చెబుతున్నారు రైతులు. చాయ్ కంటే చీప్.. కేజీ రూ.10లోపే.. ఇది ఏపీలో టమాటా సాగు చేసిన రైతుల పరిస్థితి. గతేడాది కొన్ని నెలల పాటూ సిరులకు కురిపించి టమాటా ధరలు.. ఇప్పుడు మాత్రం దారుణంగా పడిపోయాయి. మార్కెట్‌లలో కేజీ టమాటా ధర రూ.5 నుంచి రూ.10లోపే ఉంది. ఈ ధరలు దారుణంగా పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. టమాటా కోత, రవాణా చేసినందుకు అయ్యే ఖర్చు కూడా మిగలడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటను మార్కెట్‌కు తరలించినా ఉపయోగం లేకుండా పోతోంది అంటున్నారు. ఒక్కసారిగా ధరల పడిపోవడంతో ఆందోళనలో ఉన్నారు. అయితే జనాలు మాత్రం టమాటా ధరలు తగ్గిపోవడంతో పండగ చేసుకుంటున్నారు. జనవరి మొదటి వారంలో టమాటాలు కేజీ రూ.10 నుంచి రూ.20 మధ్య పలికాయి. ఇప్పుడేమో దారుణంగా కేజీ రూ.5 నుంచి రూ.10 మధ్య పలుకుతున్నాయి. అయితే వ్యాపారులు రిటైల్‌గా కేజీ రూ.15 నుంచి రూ.20కు టమాటాను విక్రయిస్తున్నారు. కానీ దారుణంగా రైతుల నుంచి మాత్రం తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. టమాటా పంట నాణ్యత సరిగా లేకపోవడంతోనే ధరలు తగ్గాయంటున్నారు వ్యాపారులు. మార్కెట్‌కు వస్తున్న సరుకు మొదట్లో వచ్చినంత నాణ్యత లేదని.. అందుకే తిరస్కరిస్తున్నట్లు చెబుతున్నారు. రైతులు మాత్రం వ్యాపారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మార్కెట్లకు వచ్చే టమాటా పంట కూడా తగ్గింది అంటున్నారు. టమాటా ధరలు దారుణంగా పడిపోవడంతో చాలామంది రైతులు కాయల్ని కోసే సాహసం చేయడం లేదు. ఇటీవల టమాటా సాగు చేసిన రైతులది కూడా ఇదే పరిస్థితి. టమాటా సాగు కోసం భారీగా పెట్టుబడులు పెట్టామని.. ఇప్పుడు ధరలు తగ్గడంతో కనీసం ఖర్చులకు కూడా డబ్బులు రావడం లేదంటున్నారు. చాలామంది రైతులు అప్పులబారిన పడుతున్నారట. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రైతులకు గిట్టుబాటు ధరల దక్కేలా న్యాయం చేయాలని కోరుతున్నారు. కొందరు రైతులు మాత్రం ధరలను చూసి పొరుగు జిల్లాల్లో మార్కెట్‌లకు తరలిస్తున్నారట. అక్కడైనా సరైన దొరకుతుందనే ఆశతో ఇలా చేస్తున్నారట. మొత్తానికి టమాటా ధరలు తగ్గడంతో రాష్ట్రంలో రైతులు కష్టాల్లో ఉన్నారు

# ఎట్టకేలకు ట్రేడ్ డీల్... 18 శాతానికి తగ్గనున్న టారిఫ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3లక్ష్యం న్యూస్:
భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిందని అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ప్రకటించారు. మరోవైపు భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాన్ని అమెరికా 18 శాతానికి తగ్గించిందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ ఇరువురూ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిందని, భారతీయ దిగుమతులపై అమెరికా సుంకాన్ని 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నామని అధ్యక్షుడు ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు."భారతదేశంలో తయారైన ఉత్పత్తులపై అమెరికాలో విధించే సుంకాలు ఇకపై 18 శాతానికి తగ్గనున్నాయని తెలిసి నాకు సంతోషంగా ఉంది" అని ప్రధాని మోదీ అన్నారు."ప్రధాని మోదీపై అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోంది" అని ఈ ప్రకటన తర్వాత ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. చాలాసార్లు చెప్పినట్లుగా, అధ్యక్షుడు ట్రంప్ నిజంగా ప్రధానమంత్రి మోదీని చాలా మంచి స్నేహితుడిగా భావిస్తారు వాణిజ్య ఒప్పందం వార్తలతో నాకు చాల సంతోషంగా ఉంది. అమెరికా-భారతదేశం సంబంధం అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది" భారతదేశంలో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఇన్‌స్టాగ్రామ్‌లో రాత్రి పోస్ట్ చేశారు. దాదాపు ఏడాదికాలంగా రెండు దేశాల మధ్య సంబంధాలలో అనేక ఒడిదుడుకులు ఎదురవుతున్న నేపథ్యంలో సోమవారం రాత్రి రెండు దేశాల అగ్ర నాయకులు చేసిన ఈ ప్రకటన చాలా కీలకంగా మారింది. మొదట విధించిన సుంకాలతో పాటు, రష్యా నుంచి భారత్ చేసే చమురు కొనుగోళ్లపై అమెరికా 25 శాతం సుంకం విధించడంతో మొత్తం 50 శాతానికి చేరుకుంది. భారత ప్రధాని మోదీతో మాట్లాడటం గౌరవంగా ఉంది. ఆయన నా ప్రాణ స్నేహితులలో ఒకరు. తన దేశంలో శక్తివంతమైన, గౌరవనీయమైన నాయకుడు. వాణిజ్యం, రష్యా-యుక్రెయిన్ యుద్ధాన్ని ముగించడం వంటి అనేక అంశాలపై మేము చర్చించాం. రష్యా చమురు కొనుగోలును ఆపివేసి, అమెరికా నుంచి, బహుశా వెనెజ్వెలా నుంచి మరింత చమురు కొనుగోలు చేయడానికి ఆయన అంగీకరించారు"ఇది యుక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధాన్ని ముగించడంలో సహాయపడుతుంది, ఈ యుద్ధం ప్రతివారం వేలమందిని చంపుతోంది. ప్రధానమంత్రి మోదీ పట్ల స్నేహం, గౌరవం కారణంగా, ఆయన విజ్ఞప్తి మేరకు, అమెరికా, భారతదేశం మధ్య తక్షణమే అమలులోకి వచ్చే వాణిజ్య ఒప్పందానికి మేము అంగీకరించాం. దీని కింద భారతీయ వస్తువులపై సుంకాన్ని 25 శాతం నుంచి 18 శాతానికి అమెరికా తగ్గించింది"భారత్ కూడా అమెరికాతో తన సుంకాలు, నాన్-టారిఫ్ అడ్డంకులను జీరో చేసే దిశగా ముందుకు సాగుతుంది. "బై అమెరికన్" విధానం కింద అమెరికా నుంచి మరిన్ని కొనుగోళ్లు చేయడానికి ప్రధానమంత్రి మోదీ తన నిబద్ధతను వ్యక్తం చేశారు. ఇందులో 500 బిలియన్ డాలర్లకు పైగా విలువైన అమెరికా ఇంధనం, సాంకేతికత, వ్యవసాయం, బొగ్గు, అనేక ఇతర ఉత్పత్తులు ఉంటాయి""ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి పనిచేసినప్పుడు, అది మన ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది. పరస్పర ప్రయోజనం కోసం అపారమైన అవకాశాలను అందిస్తుంది""ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వం చాలా కీలకం. శాంతి కోసం ఆయన చేసే ప్రయత్నాలలో భారత్ ఆయనకు గట్టి అండగా నిలుస్తుంది. మా భాగస్వామ్యాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడానికి ఆయనతో కలిసి పనిచేయడానికి నేను ఎదురు చూస్తున్నాను" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# లోకల్ బాడీ ఎలక్షన్స్ కు వడివడిగా అడుగులు

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 3,** లక్ష్యం న్యూస్:
ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుందా? వరుసగా ఎన్నికలు రానున్నాయా? ముందుగా సర్పంచ్ ఎన్నికలను పూర్తి చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. అయితే రాష్ట్రంలో ముందుగా మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. మార్చి 17తో మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. సర్పంచ్ల పదవీకాలం ఏప్రిల్ 4 తో ముగియనుంది. ఎంపీటీసీలతో పాటు జడ్పిటిసి లకు సంబంధించిన పదవీకాలం జూన్ వరకు ఉంది. ఈ తరుణంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నీలం సాహ్ని సిద్ధమని ప్రకటించారు. జిల్లాల యంత్రాంగాలను సిద్ధం చేశారు. ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల రూపకల్పన వంటివి ఇప్పటికే దాదాపు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ దూకుడు చూస్తుంటే మే నెలలో పంచాయితీ, అక్కడ కొద్ది రోజులకే మున్సిపాలిటీ, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలను పూర్తిచేసేందుకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అర్థమవుతోంది. మరోవైపు రాజకీయ పరిస్థితులను చూస్తుంటే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి శాతం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయిలో పుంజుకోలేదు. ఇటువంటి సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేస్తే.. మూడు పార్టీల మధ్య పదవుల సర్దుబాటు చేస్తే.. వచ్చే మూడేళ్లలో మూడు పార్టీల శ్రేణులు సమన్వయంతో పనిచేస్తాయి. అందుకే వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మూడు పార్టీల నాయకత్వాలు తమ పార్టీల శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే బలం ఉన్నచోట మాత్రమే అభ్యర్థులను రంగంలోకి దించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు ప్రచారం నడుస్తోంది. ప్రజల్లో బలం ఉన్న పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత మాత్రం బలపడకుండా చూడాలని కూటమి భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఈనెల 20 తరువాత దేశవ్యాప్తంగా తొలి విడత జన గణన మొదలవుతుంది. సుమారు ఏడాదిన్నర ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఈ లెక్కన 2027 లోనే ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. అయితే 2018లో చంద్రబాబు చేసిన తప్పిదం అదే. అప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చంద్రబాబు ఆసక్తి చూపలేదు. 2019 ఎన్నికల్లో ఆ ప్రభావం కనిపించింది. ఇప్పుడు జనాభా గణ న అంటూ వాయిదా వేస్తే మాత్రం కూటమి పార్టీలకు ఇబ్బంది కరం.. పైగా స్థానిక సంస్థల ఎన్నికలకు కులగణన అనేది అడ్డంకి కాదు. ఎందుకంటే ఆర్థిక సంఘం నిధులన్నీ స్థానిక సంస్థల పాలకవర్గాల తోనే సంబంధం ఉంటుంది. పాలకవర్గాలు ఉంటేనే ఆర్థిక సంఘం నిధులు విడుదలవుతాయి. అయితే ఈ పరిణామాలన్నీ చూస్తుంటే మాత్రం వేసవిలో స్థానిక సంస్థల ఎన్నికలు ఖాయం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# దాడుల- ప్రతి దాడుల సంస్కృతా...

విజయవాడ, ఫిబ్రవరి 3, లక్ష్యం న్యూస్:
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత కొన్నేళ్లుగా సాగుతున్న "దాడులు-ప్రతిదాడుల" సంస్కృతిలో ఒక కీలక మార్పు కనిపిస్తోంది. మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జోగి రమేశ్ నివాసంపై జరిగిన దాడి ఉదంతం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అయితే, ఈ ఘటనలో చర్చనీయాంశం దాడి మాత్రమే కాదు.. ఆ దాడి జరిగిన తర్వాత ప్రస్తుత ప్రభుత్వం స్పందించిన తీరు, తీసుకున్న నిర్ణయాలు విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. టీడీపీ యువనేత, ప్రస్తుత మంత్రి నారా లోకేశ్‌పై జోగి రమేశ్ గతంలో చేసిన కొన్ని అనుచిత వ్యాఖ్యలు టీడీపీ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి. ఈ నేపథ్యంలోనే ఆగ్రహంతో ఊగిపోయిన కొందరు టీడీపీ కార్యకర్తలు, నేతలు జోగి రమేశ్ ఇంటిపై దాడికి దిగారు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, రాళ్లు రువ్వడం, పెట్రోల్ బాటిళ్లు విసిరి మంటలు రాజేయడం వంటి తీవ్రస్థాయి చర్యలకు పాల్పడ్డారు. ఇది శాంతిభద్రతల పరంగా పెద్ద చర్చకు దారితీసింది .సాధారణంగా అధికార పార్టీ కార్యకర్తలు ప్రతిపక్ష నేతలపై దాడులు చేసినప్పుడు, ప్రభుత్వం వారిని వెనకేసుకొస్తుందనే ముద్ర భారత రాజకీయాల్లో బలంగా ఉంది. కానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో భిన్నమైన వైఖరిని ప్రదర్శించారు. ఈ దాడి ఘటనను ఆయన తీవ్రంగా పరిగణించడమే కాకుండా, "చట్టం ఎవరికైనా ఒక్కటే.. తప్పు చేసిన వారు మన పార్టీ వారైనా సరే కేసులు నమోదు చేయాల్సిందే" అని పోలీసులను ఆదేశించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సీఎం ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు 40 మంది టీడీపీ నేతలపై కేసులు నమోదు చేశారు. వీరిలో 11 మంది కీలక నేతలను అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిబంధనల ప్రకారం వారికి స్టేషన్ బెయిల్ మంజూరు కావడంతో విడుదలయ్యారు, కానీ చట్టపరమైన ప్రక్రియను మాత్రం ప్రభుత్వం అడ్డుకోలేదు. ఈ ఘటనను విశ్లేషిస్తున్న వారు సహజంగానే గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఖరితో పోల్చుతున్నారు. టీడీపీ నేతలు ప్రధానంగా రెండు అంశాలను ఇక్కడ గుర్తు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడి చేసినప్పుడు, బాధ్యులపై చర్యలు తీసుకోవడం మాట అటుంచి, తిరుగుబాటు చేసిన టీడీపీ నేతలపైనే రివర్స్ కేసులు నమోదయ్యాయని వారు ఆరోపిస్తున్నారు. గతంలో అసభ్య పదజాలంతో ప్రత్యర్థులను దూషించిన వారికి పదవులు కట్టబెట్టడం ద్వారా వైఎస్సార్సీపీ "అరెస్టుల కంటే అభినందనలకే" ప్రాధాన్యత ఇచ్చిందని టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. దీనికి భిన్నంగా, ఇటీవల వై.ఎస్. భారతిని అసభ్య పదజాలంతో దూషించిన ఐటీడీపీ కార్యకర్తపై చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని, జైలుకు పంపించడం ద్వారా "తప్పు ఎవరి వైపు ఉన్నా క్షమించేది లేదని" సంకేతాలు పంపినట్లయింది. ఒక ప్రభుత్వం తన సొంత కార్యకర్తలపై కేసులు పెట్టడం అనేది రాజకీయంగా సాహసోపేతమైన నిర్ణయమే. దీనివల్ల క్యాడర్‌లో కొంత అసంతృప్తి కలిగే అవకాశం ఉన్నప్పటికీ, సాధారణ ప్రజల్లో ప్రభుత్వ ప్రతిష్ట పెరుగుతుంది. "రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం. కానీ అవి భౌతిక దాడుల వరకు వెళ్లినప్పుడు ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే సమాజంలో అరాచకం పెరుగుతుంది. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం వ్యవస్థల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని కలిగిస్తుంది." అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జోగి రమేశ్ ఇంటిపై దాడి ఘటన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక పాఠంగా నిలిచిపోనుంది. అధికారంలో ఉన్నాం కదా అని చట్టాన్ని అతిక్రమిస్తే, సొంత ప్రభుత్వం కూడా వెనకేసుకురాదని ఈ ఉదంతం స్పష్టం చేస్తోంది. గత ప్రభుత్వ తీరుకు, ప్రస్తుత ప్రభుత్వ జవాబుదారీతనానికి మధ్య ఉన్న ఈ వ్యత్యాసమే తమను ప్రజల్లో మెరుగ్గా నిలబెడుతుందని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. కేవలం ఎన్నికల హామీలే కాకుండా, పరిపాలనలో, శాంతిభద్రతల నిర్వహణలో ఇటువంటి కఠిన నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్తుకు శుభసూచకం

# అంబటి వ్యాఖ్యలపై చర్చ...

గుంటూరు ఫిబ్రవరి 3, లక్ష్యం న్యూస్:
వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇటీవల నడిరోడ్డుపై మీడియా ముందే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై తీవ్ర వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. సభ్యసమాజం ఆమోదించలేని పదజాలంతో చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తంగా మార్చాయి. అధికారంలో ఉన్న సమయంలో ఇదే తరహా వ్యాఖ్యలు టీడీపీ నేతల నుంచి వచ్చి ఉంటే ఎలా స్పందించేవారు అన్న అంశం ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. టీడీపీ నేత కొమ్మారెడ్డి పట్టాభి జగన్ మోహన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో అర్థరాత్రి అరెస్ట్ జరిగిన ఉదంతాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. ఆ సందర్భాన్ని ఇప్పుడు అంబటి వ్యవహారంతో పోలుస్తూ, చట్టం అందరికీ సమానంగా వర్తించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో అంబటి వ్యాఖ్యలను సమర్థించే పరిస్థితి వైసీపీలోనే కనిపించడం లేదు. పార్టీ అధినేత తప్ప ఇతర నాయకులు బహిరంగంగా మద్దతు పలకకపోవడం గమనార్హం. వైసీపీలోని పలువురు నేతలు ఆఫ్ ది రికార్డ్‌గా మాట్లాడుతూ, అంబటి మాట తీరు ఎప్పటి నుంచో ఇలాగే ఉందని, గతంలో కూడా అనేకసార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని అంటున్నారు. కొందరు నేతలు ఆయన ప్రవర్తన పార్టీకి నష్టం కలిగిస్తోందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో అంబటి వ్యవహారం వ్యక్తిగత అంశం కాదని, పార్టీ అంతర్గత సమస్యల ప్రతిబింబంగా మారిందనే అభిప్రాయం వినిపిస్తోంది. అసలు అంబటి ఈ స్థాయిలో స్పందించడానికి కారణాలేంటి అన్నది మరో కీలక అంశంగా మారింది. బహిరంగంగా చెబుతున్నట్లు టీడీపీ శ్రేణులు ఆయన కారును అడ్డుకోవడమే కారణం కాదని, వైసీపీలోని కొందరు నాయకులే అంటున్నారు. ఇటీవల సత్తెనపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పదవి నుంచి అంబటిని తప్పించడంతో ఆయనకు పార్టీలో ప్రాధాన్యం తగ్గిందనే భావన పెరిగిందని చెబుతున్నారు. ఇదే సమయంలో ఆయనపై కేసులు నమోదవడం, పార్టీ నుంచి సరైన సహకారం లేకపోవడం కూడా అసంతృప్తికి కారణమైందని అంటున్నారు. ఈ అన్ని అంశాల సమ్మేళనమే అంబటి కోపంగా బయటపడడానికి దారితీసిందని రాజకీయ వర్గాల విశ్లేషణ. ఈ ఘటనతో పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిందని, వైసీపీలో అంతర్గత అసంతృప్తి బయటకు వస్తోందనే చర్చ జరుగుతోంది. ఒక్క అంబటే కాకుండా మరికొందరు నాయకులు కూడా ఇదే తరహా ఆగ్రహంతో ఉన్నప్పటికీ, కొందరు సంయమనం పాటిస్తుండగా మరికొందరు బహిరంగంగా స్పందిస్తున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తంగా ఈ పరిణామాలు వైసీపీ భవిష్యత్ రాజకీయ దిశపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO